




Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS
irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 69 | శనివారం 02 ఆగస్టు 2025 | పేజీలు : 9 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi




## మందుల ధరలు తగ్గించాల్సిందే

**- సెప్టెంబరు 29వరకే గడువు ..లేదా చర్యలు తప్పవు**
**- కంపెనీల సిఇఒలకు ట్రంప్ హుకుం**

వాషింగ్టన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 01

అమెరికాలో అమలవుతున్న మందుల ధరల విధానాలపై ట్రంప్ ప్రభుత్వం ప్రత్యక్ష బెదిరింపులకు దిగుతోంది. దేశంలో మందుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, తక్షణమే వాటిని తగ్గించేందుకు అత్య వసరంగా చర్యలు చేపట్టాల్సిందే నని అధ్య క్షులు ట్రంప్ టాప్

2లో



## జగన్ మాదిరి నేరస్తులను ప్రోత్సహించలేదు

**- కేంద్ర మంత్రి పెమ్మసాని**

గుంటూరు - సూర్య వాస్తవం, ఆగస్టు 01

అధికారంలో ఉన్నప్పుడు అరాచకాలకు పాల్పడి అధికారం పోయిన తర్వాత గౌతమ బుద్ధుడిలాగా మాజీ సిఎం జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సంబంధం లేని అంశాల్లో ఎంతమంది టిడిపి నేతలను అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టారో ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. జగన్ మాదిరిగా తాము నేరస్తులను ప్రోత్సహించలేదని, తప్పు చేసిన వారిని చట్టపరిధిలోనే అరెస్టు చేస్తున్నారని తెలిపారు. ఎవ్వరు తప్పు చేసినా వదిలే ప్రసక్తేలేదన్నారు. తాము అధికారంలోకి వస్తే అట్లా చేస్తాం..ఇట్లా చేస్తాం అని బెదిరించడం, అధికారులను బ్లాక్ మెయిల్ చేయడం జగన్‌కు మాత్రమే చెల్లుబాటు అవుతుందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ పర్యటనలను వైసిపి వారు ఎలా అడ్డు కున్నది ప్రజలెవ్వరూ మర్చిపోలేదన్నారు.

### సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి

## ఆధారాలు గుర్తించాం

- ఈసీపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- ఆ బాంబు పేలిన రోజు ఈసీ దాక్కోవడానికి అవకాశం ఉండదని వ్యాఖ్య
- బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపణ
- రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని వెల్లడి
- అధికారి రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని హెచ్చరిక
- రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కొట్టిపారేసిన ఎన్నికల సంఘం



2లో

## జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా..

- నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం షెడ్యూల్ విడుదల
- ఆగస్టు 7న నోటిఫికేషన్, 21న నామినేషన్‌కు చివరి తేదీ
- సెప్టెంబర్ 9న నూతన ఉప రాష్ట్రపతి కోసం ఎన్నిక
- అదే రోజు లెక్కింపు.. ఫలితాల ప్రకటన



న్యూఢిల్లీ- సూర్య వాస్తవం, ఆగస్టు 01

నూతన ఉపరాష్ట్రపతి ఎన్నికకు శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేసింది. సెప్టెంబర్ 9న నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేయగా, దానిని రాష్ట్రపతి ఆమోదించడంతో నూతన ఉపరాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఆగస్టు 7న నోటిఫికేషన్ విడుదల, 21న నామినేషన్ దాఖలుకు

- మిగతా 2లో..

## యాంకర్ హబ్‌గా గండికోట..

- గండికోట ప్రాంతాన్ని సందర్శించిన సీఎం చంద్రబాబు
- గండికోట సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపకల్పన
- రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టుల కోసం రూ.500 కోట్ల విలువైన ఒప్పందాలు
- 'సాస్కీ' పథకం కింద రూ.78 కోట్ల ప్రాజెక్టుకు సీఎం శంకుస్థాపన
- అంతర్జాతీయ హంగులతో స్టార్ హోటళ్లు, రోప్‌వే, గ్లాస్ వాక్‌వే ఏర్పాటుకు నిర్ణయం
- డిసెంబరు 26, 27 తేదీల్లో గండికోట ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రకటన

అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 01

ఆంధ్రప్రదేశ్‌లోని చారిత్రక పర్యాటక కేంద్రమైన గండికోటను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ఒక సమగ్ర మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం కడప జిల్లాలోని గండికోటలో నిర్వహించిన 'ఏపీ టూరిజం ఇన్వెస్టర్స్ మీట్'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగంలోకి రూ.500 కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షిస్తూ కీలక ఒప్పందాలు జరిగాయి.

భారతదేశ గ్రాండ్ కాన్యన్‌గా ప్రసిద్ధి చెందిన గండికోటను ఒక ప్రధాన 'యాంకర్ హబ్'గా తీర్చిదిద్దనున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ 'సాస్కీ' పథకం కింద రూ.78 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా




పర్యాటకులను ఆకట్టుకునేందుకు వ్యూ పాయింట్, ఎకో ఫ్రెండ్లీ టెంట్ సిటీ, బోటింగ్, కోట వద్ద ప్రత్యేక లైటింగ్ వంటి సౌకర్యాలు కల్పించనున్నట్టు వివరించారు. ఈ ఏడాది చివరికల్లా టెంట్ సిటీని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. పెట్టుబడిదారుల సదస్సులో భాగంగా హిల్టన్ హోటల్స్, ఈజ్ మై ట్రిప్ వంటి ప్రముఖ సంస్థలతో ఏపీ టూరిజం

- మిగతా 2లో..

### అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా

## రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇవ్వాలి

- చంద్రబాబు ఎన్నికల వేళ రైతుకు రూ.20 వేలు ఇస్తామన్నారన్న షర్మిల
- ఇప్పుడు కేంద్రం నిధులతో ముడిపెడుతున్నారని విమర్శలు
- రైతుకు నేరుగా రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్

అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 01

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చేది అన్నదాత సుఖీభవ కాదని, అన్నదాత దుఃఖీభవ అని విమర్శించారు. సూపర్ సిక్స్



హామీలు అందరికీ కాదని, కొందరికేనని ఆరోపించారు. ఏపీలో 76.07 లక్షల మంది రైతులుంటే... చంద్రబాబు సర్కారు

- మిగతా 2లో..




## పేదల సేవలో.. సీఎం చంద్రబాబు

**- లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


### ఏపీ పోలీస్ కానిస్టేబుల్

## తుది ఫలితాల విడుదల

- ఫలితాలను విడుదల చేసిన హోం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా
- ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఫలితాలు
- ఈ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ



### 7 నుంచి

## నేతన్నలకు ఉచిత విద్యుత్

**- మంత్రి సవిత**

అమరావతి - సూర్య వాస్తవం, ఆగస్టు 01

చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకం ఈ నెల 7వ తేదీ నుంచి అమలు చేయనున్నట్లు చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ పథకం కింద మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ఇందుకు ప్రభుత్వం ఏటా రూ.125 కోట్లు కేటాయిస్తుందని తెలిపారు. నేతన్నలకు 365 రోజుల పాటు ఉపాధి

- మిగతా 2లో..



## పేదల సేవలో..
# సీఎం చంద్రబాబు

**జమ్మలమడుగు–సూర్య వాస్తవం, ఆగస్ 01:**

కడప జిల్లా పరిధిలోని జమ్మలమడుగు మండలం, గూడెంచెరువు గ్రామంలో ఉల్సాల అలివేలమ్మ అనే లబ్ధిదారు ఇంటికెళ్లి వితంతు పెన్షన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందించారు. అనంతరం ఆమె కుటుంబ సభ్యులతో సీఎం కాసేపు ముచ్చటించి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె పెద్దకుమారుడు వేణుగోపాల్‌కు చెందిన చేనేత మగ్గాన్ని సీఎం పరిశీలించారు. 1వ తరగతి చదవుతున్న తన ఆరేళ్ల కుమారుడు హర్షవర్ధన్‌కు తల్లికి వందనం కింద లబ్ధి చేకూరిందని వేణుగోపాల్ సీఎంకు తెలిపారు. అనంతరం అలివేలమ్మ చిన్నకుమారుడు, ఆటోడ్రైవర్ జగదీష్‌తో మాట్లాడారు. అదే ఆటోలో సీఎం చంద్రబాబు వేదిక వరకు ప్రయాణించిన ముఖ్యమంత్రి వారి కుటుంబ ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. శుక్రవారం పింఛన్ల పంపిణీ అనంతరం గూడెం చెరువులో జరిగిన పేదల సేవలో, కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ముఖ్య అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

# పురిటి బిడ్డకు ముర్రుపాలే శ్రేష్టం
## - ఐసీడీఎస్ సూపర్ వైజర్ హేమలత




**అనంతపురం వైద్యం – సూర్య వాస్తవం, ఆగస్టు 01:** అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు శ్రేష్టమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ హేమలత అన్నారు. ఐసీడీఎస్ అనంతపురం అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగ మొదటి సెక్టార్ లోని నాల్గో రోడ్డులో గల అంగన్వాడీ కేంద్రాలు – 1, 2లో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు సూపర్ వైజర్ హేమలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తల్లిపాల విశిష్టతను తెలియజేస్తూ బ్యానర్లు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ హేమలత మాట్లాడుతూ.. సృష్టిలో తల్లిపాలకు ప్రత్యామ్నాయం మరేదీ లేదన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి బిడ్డకూ తల్లిపాలు అందేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. పాలిచ్చే సమయంలో ఎదురయ్యే సమస్యలను వివరించారు. బిడ్డ శారీరక, మానసిక వికాసం తల్లిపాలపై ఆధారపడి ఉందన్నారు. ఆరు నెలల వరకు బిడ్డ సంపూర్ణ ఎదుగుదలకు తల్లిపాలు ఒక్కటే మార్గమన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు శ్రీలత, వెంకటలక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఏపీ పోలీస్ కానిస్టేబుల్
# తుది ఫలితాల విడుదల

**అమరావతి – సూర్య వాస్తవం, ఆగస్టు 01**

ఏపీలో పోలీసు కానిస్టేబుల్ నియామకాల తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర హోం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఈ రోజు ఉదయం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.inలో ఫలితాలను అందుబాటులో ఉంచినట్టు తెలిపారు. ఇక, ఈ ఫలితాల్లో గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే జి.రమ్య మాధురి 159 మార్కులతో రెండో స్థానం, మెరుగు అచ్యుతారావు 144.5 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

## 7 నుంచి
# నేతన్నలకు ఉచిత విద్యుత్

(మొదటిపేజీ తరువాయి)

కల్పించాలనే లక్ష్యంతో రూ.10 వేల కోట్లతో నూతన టెక్స్‌టైల్ పాలసీ తీసుకువచ్చినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లలో 92,724 మంది నేతన్నలకు నెలకు రూ.4వేల పెన్షన్ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. గత రెండేళ్లలో త్రిఫ్ట్ పథకానికి రూ.10 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంక్ రుణాలు పంపిణీ చేస్తున్నామన్నారు. నేటితరం అభిరుచులకు అనుగుణంగా నూతన వస్త్రాల తయారీలో ఐదు జిల్లాల్లో నేతన్నలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, చేనేత వస్త్రాల విక్రయాలకు రాష్ట్రంతోపాటు దేశంలోని పలు ప్రముఖ నగరాల్లో ఎగ్జిబిషన్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. ఆప్కో ఆధ్వర్యంలో నేరుగా వినియోగదారుల ఇళ్లకే వస్త్రాలు డెలివరీ చేస్తున్నట్లు చెప్పారు. జాతీయ హ్యాండ్‌లూమ్ అభివృద్ధి ప్రోగ్రామ్ కింద 2024–25లో 10 క్లస్టర్ల ఏర్పాటు, వీవర్స్ ముద్రా స్కీమ్‌లో చేనేతలకు రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. విశాఖలో రూ.172 క్లోత్ యూనిటీ మాల్, రాయదుర్గం, హిందుపురంలో టెక్స్‌లైట్ పార్కుల అభివృద్ధితోపాటు, ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు.

# అధిక వడ్డీపై ....పోలీస్ కొరడా..!

**- ఆదోనిలో వడ్డీ జలగ**
**- తనఖా పేరుతో భూమిపై కన్ను**
**- కొరడా ఝుళిపించిన సిఐ రామలింగయ్య**

**ఆదోని క్రైం – సూర్య వాస్తవం**

ఆదోనిలో కొందరు వడ్డీ వ్యాపారులు పేదలను దోపిడీ చేస్తున్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల చేతికి చిక్కి పేదలతోపాటు సామాన్యులు, కొందరు ఉద్యోగులు వడ్డీలు చెల్లించలేక విలవిల్లాడుతున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని అది కౌంటింగ్ వసూలు చేస్తున్న వ్యాపారస్తులపై ఆదోని మూడవ పట్టణ సి.ఐ కొరడా ఝుళిపించారు .జిల్లాలో నిబంధనలకు విరు ద్ధంగా వడ్డీ వ్యాపారం చేస్తూ అమాయకులను వేధింపు లకు గురిచేస్తున్నట్లు సిఐ రామ లింగయ్య దృష్టికి వచ్చింది. అక్రమార్కుల భరతం పట్టేందుకు చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ఆదోని పట్టణంలో వడ్డీ వ్యాపారి యోగేశ్ ఇంట్లో మూడో పట్టణ పోలీసులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. ఇంటి పత్రాలు, ప్రామిసరీ నోట్లు, పలు డాక్యుమెంట్లను గుర్తించారు. సీఐ రామలింగయ్య తెలిపిన వివరాల ప్రకారం... బసవరాజు అనే వ్యక్తి యోగేశ్ తండ్రి శివలాల్ దగ్గర అప్పు తీసుకొని తన పొలాన్ని తాకట్టు పెట్టారు. శివలాల్ మృతి చెందడంతో కుమారుడు యోగేశ్ పొలం తన దేనంటూ ఎదురు తిరిగాడు. తన పొలం తనకు ఇప్పించాలని మూడో పట్టణ పోలీసులను ఆశ్రయించాడు. డీఎస్పీ హేమలత ఆదేశాల మేరకు పోలీసులు యోగేశ్ ఇంట్లో తనిఖీలు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం నడుపుతున్నారని విచారణలో తేలిందని సీఐ తెలిపారు. ముగ్గురు వీఆర్వోల సమక్షంలో ఇంకా రెండు రోజులు సోదాలు నిర్వహిస్తామన్నారు.





# యాంకర్ హబ్‌గా గండికోట..

(మొదటిపేజీ తరువాయి)

కార్పొరేషన్ అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. ఈ ఒప్పందాల ద్వారా గండికోటతో పాటు శ్రీశైలం, మంత్రాలయం, తిరుపతి వంటి పుణ్యక్షేత్రాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణంతో పాటు అడ్వెంచర్ స్పోర్ట్స్, కయాకింగ్, జెట్ స్కీయింగ్ వంటి ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల హోటల్ గదుల నిర్మాణమే లక్ష్యమని చంద్రబాబు పేర్కొన్నారు. గండికోటలో పర్యాటకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు రోప్‌వే, గ్లాస్ బాటమ్ వాక్‌వే, లైట్ అండ్ సౌండ్ షోలను ఏర్పాటు చేయనున్నట్టు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. సెప్టెంబరు నుంచే ఆకాశం నుంచి గండికోట అందాలను వీక్షించేందుకు హెలిరైడ్స్ సేవలను ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై వంటి నగరాల నుంచి కారావాన్



టూరిజం సర్వీసులను కూడా అందుబాటులోకి తెస్తామని తెలిపారు. విశాఖ, అరకు వ్యాలీ, రాజ మహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోటలను 7 యాంకర్ హబ్ లు గా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు. అలాగే 25 థీమాటిక్ సర్క్యూట్ లను కూడా ప్రకటించామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టేలను కూడా ప్రోత్సహిస్తామని అన్నారు. రాష్ట్రస్థాయిలో 8 పర్యాటక ఈవెంట్లను



నిర్వహించటంతో పాటు జిల్లాల వారీగానూ కార్యక్రమాలు, టూరిజం ఫెస్టివల్స్ నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా కల్పిస్తున్నామని, పెట్టుబడిదారులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. అంతకుముందు ముఖ్యమంత్రి గండికోట ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడి పర్యాటకులు, స్థానికులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. డిసెంబరు 26, 27 తేదీల్లో గండికోట ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు.

## సొంత దర్యాప్తులో ఆటంబాంబు లాంటి
# ఆధారాలు గుర్తించాం

**న్యూఢిల్లీ– సూర్య వాస్తం, ఆగస్టు 1**

ఓట్ల విషయంలో ఆరు నెలల పాటు సొంతగా దర్యాప్తు జరిపి, అణుబాంబు లాంటి ఆధారాలను గుర్తించామని, ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి కూడా అవకాశం ఉండదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను చేపట్టారు. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ ఈరోజు విడుదల చేసింది. ఈ ప్రక్రియను రాహుల్ గాంధీ మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నారు. తాజాగా, కేంద్ర ఎన్నికల సంఘంపై ఆయన మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపించారు. దానిని రుజువు చేయడానికి తమ వద్ద అణుబాంబు వంటి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల దొంగతనం జరుగుతోందని ఎప్పటి నుంచో అనుమానిస్తున్నామని, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎన్నికల్లో కూడా అక్రమాలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు. కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారని ఆయన అన్నారు. ఇది దేశద్రోహం కంటే తక్కువేమీ కాదని ఆయన వ్యాఖ్యానించారు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదని వ్యాఖ్యానించారు. అధికారులు రిటైర్ అయినా వదిలి పెట్టేది లేదని తేల్చి చెప్పారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలను ఈసీ ఖండించింది. నిరాధార ఆరోపణలు చేస్తున్నారని, ఇలా రోజూ వచ్చే బెదిరింపులను తాము పట్టించుకోబోమని తెలిపారు. రాహుల్ గాంధీ వంటి నేతల బాధ్యతారాహిత్య వ్యాఖ్యలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని తమ అధికారులకు స్పష్టం చేశామని ఈసీ పేర్కొంది. పారదర్శకంగా పనిచేస్తూ ఆరోపణలను విస్మరించాలని సూచించింది.

## అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా
# రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మందినే అని వెల్లడించారు. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా వేశారని షర్మిల మండిపడ్డారు. "ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం మందికే ఇస్తున్నారు... తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టారు... ఇప్పుడు సుఖీభవ పేరుతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు.

# జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా..

(మొదటిపేజీ తరువాయి

చివరి తేదీ, 22న స్క్రూటినీ ఉంటుంది. ఆగస్టు 25వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహారణకు గడువు ఉంటుంది. సెప్టెంబర్ 9న ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. పోలింగ్ పూర్తయిన తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుంది. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేసినట్లు ఆయన రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. 2022 ఆగస్టు 11న ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకు పదవీ కాలం ఉంది. ఆయన రెండేళ్ల ముందే వైదొలిగారు.

పార్లమెంటు ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య మొత్తం 786. మెజారిటీకి 394 మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలం ఉంది. రాజ్యసభలో 129 మంది మద్దతు ఉంది. ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు.

# మందుల ధరలు తగ్గించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి

ఫార్మాస్యూటికల్ సిఇఓలను ఆదేశించారు. సెప్టెంబరు 29 లోగా తమ ఆదేశాలను అమలు చేయకపోతే తగిన చర్యలు తీసుకోవాల్సివుంటుందని హెచ్చరించారు. వారందరికీ వ్యక్తిగతంగా లేఖలు కూడా రాశారు. వారిలో నొవార్టిస్ ఎండి, సిఇఓ అయిన ఇండియన్ అమెరికన్ వసంత్ నరసింహన్ కూడా వున్నారు. ట్రంప్ సంతకంతో వున్న ఆ లేఖలను గురువారం వైట్‌హౌస్ మీడియా సమావేశంలో వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి కరోలిన్ లెవిట్ విడుదల చేశారు. డాక్టర్ నరసింహన్, ఇతర సిఇఓలను ఉద్దేశించి రాసిన ఆ లేఖలో నాలుగు ప్రధానమైన డిమాండ్లు చేశారు. మెడికెయిడ్‌కు అంతర్జాతీయ స్థాయిలో సమానంగా ధరలు వుండేలా చూడాలని, కొత్త మందులకు సక్రమ ధరల విధానం వుండాలని, అమెరికన్ పేటెంట్లు వున్న వాటికి విదేశాల్లో వచ్చిన లాభాలను తిరిగి అమెరికాకు పంపాలని అంతర్జాతీయంగా ప్రామాణీకరించబడిన ధరలకే వినియోగదారులు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నొవార్టిస్ సిఇఓ వసంత్ నరసింహన్ అమెరికాలో శిక్షణ పొందిన ఫిజీషియన్, 2018 నుండి స్విస్ ఫార్మస్యూటికల్ కంపెనీనికి నాయకత్వం వహిస్తున్నారు.

**ట్రంప్‌కు నోబెల్ ఇవ్వాలి**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు నోబెల్ బహుమతి ఇవ్వాలని వైట్‌హౌస్ పత్రికా కార్యదర్శి లెవిట్ పేర్కొన్నారు. భారత్,పాక్‌ల మధ్య ఘర్షణలతో సహా ప్రపంచవ్యాప్తంగా పలు యుద్ధాలను, ఘర్షణలను నివారించడానికి ట్రంప్ కృషి చేశారని, అందుకే ఆయన నోబెల్ బహుమతికి అర్హులని ఆమె వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## ఆపరేషన్ సింధూర్ ఎవరు పాస్... ఎవరు ఫెయిల్




పహేల్గాంలో ఉగ్రవాదుల దాడి అనంతరం భారత్ సైన్యం పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉగ్ర వాదుల స్థావరాలపై దాడి చేసి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించాయి. ఆపరేషన్ సింధూర్ అని పేరుతో నిర్వహించిన ఈ దాడులతో పాకిస్తాన్ దాదాపు కాళ్ళ బేరానికి వచ్చింది. అయితే ఈ విషయంలో మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి ఈ ఆపరేషన్ ఈ విధంగా నిర్వహించారు. పాకిస్తాన్ ప్రోత్సహిస్తున్న ఉగ్రవాద శిబిరాలను దాడి చేసే సందర్భంగా పాకిస్తాన్ ఈ విధంగా స్పందించింది, అందుకు భారత్ ఎలా వాటిని తిప్పికొట్టిందనే విషయాలపై సుదీర్ఘంగా వివరించారు. అయితే కానీ ఈ విషయంలో లోక్ సభలో లోతుగా చర్చించాలని కాంగ్రెస్ పట్టుబట్టడం చర్చకు దారితీసింది. ఈ విషయంలో కాంగ్రెస్ ఆ ఆపరేషన్ కు సంబంధించి వివరాలను అడగడం లో తప్పేమీ లేదు. కానీ బహిరంగంగా ఈ విషయంపై చర్చించాలని పట్టుపట్టడం బీజేపీని ఇరుకున పెట్టాలని చేస్తున్న ప్రయత్నంగా భావిస్తున్నట్లు తెలుస్తోంది.నరేంద్ర మోడీ సూటిగా మాట్లాడుతారు. ప్రతిపక్షాలను ఇరుకున పెట్టే విధంగా మాట్లాడుతారు. అవసరమైతే లోతైన విషయాలను బయటకు తీసి.. గత పరిణామాలను ప్రజల ముందు ఉంచుతారు. తద్వారా ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశం లేకుండా చేస్తారు. అయితే అలాంటి మోడీ ఇప్పుడు వ్యవహరిస్తున్న తీరు.. మాట్లాడిన తీరు ప్రతిపక్షాలకు ఆయాచితమైన వరం లాగా మారిందని విశ్లేషకులు అంటున్నారు.పార్లమెంట్లో ఆపరేషన్ సిందూర్ పై చర్చ జరిగింది. ఈ చర్చలో పాకిస్తాన్ దేశాన్ని.. ప్రతిపక్షాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్రంగా విమర్శించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విషయంలో లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ దేశం యుద్ధంలో ఓడిపోయిందంటే కొంతమందికి బాధ కలుగుతుందని ప్రధాని ఆరోపించారు. దేశ ప్రజల ముందు ప్రతిపక్ష పార్టీ నాయకులు పాకిస్తాన్ దేశానికి వత్తాసు పలుకుతున్నారు అనే దిశగా సంకేతాలు ఇచ్చారు. కానీ నరేంద్ర మోడీ మాట్లాడిన తీరును చూస్తే వేరే విధంగా ఉంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గొప్పగా ప్రొజెక్ట్ చేసుకోలేకపోతోంది.ఆపరేషన్ సిందూర్ గురించి చర్చ జరిగినప్పుడు.. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వేరువేరుగా కొన్ని ప్రశ్నలను లేవనెత్తారు. "యుద్ధాన్ని ఆపానని శ్వేత దేశం అధ్యక్షుడు చెబుతున్నారు. యుద్ధం ఎవరి ప్రమేయం వల్ల ఆపలేదని మీరు అంటున్నారు. అలాంటప్పుడు శ్వేత దేశ అధ్యక్షుడిని అబద్ధాలకోరు అని చెప్పవచ్చు కదా. ఈ పార్లమెంట్ వేదిక ముందు మీరు ఆ ప్రకటన చేస్తే దేశ ప్రజలు సంతోషిస్తారు కదా. దేశ ప్రధాని ఎటువంటి షరతులకు లొంగలేదని భావిస్తారు కదా. పైగా ఇటువంటి బలమైన నేత ప్రధానమంత్రిగా ఉండడాన్ని గొప్పగా అనుకుంటారు కదా.." అని రాహుల్, ప్రియాంక వ్యాఖ్యానించారు.వాస్తవానికి ప్రతిపక్షాలను విమర్శించడంలో.. పాకిస్తాన్ దేశాన్ని దుయ్యబట్టడంలో విజయవంతమైన ప్రధాని.. రాహుల్, ప్రియాంక అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయారు. పైగా యుద్ధాన్ని మధ్యలో ఆపిన ప్రధానిగా ఆయన అపకీర్తి మూటకటుకున్నారు.. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీని మరింత ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు.. ఇందిరా గాంధీ ధైర్యంలో 50 శాతం వంతు ఉంటే.. యుద్ధాన్ని నరేంద్ర మోడీ మధ్యలో ఆపే వారు కాదని పేర్కొన్నారు. రాహుల్, ప్రియాంక సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేని ప్రధాని.. ఉగ్రవాదం పై పోరులో చర్యలు తీసుకోకుండా ప్రపంచంలో ఏ దేశం కూడా భారత్ ను అడ్డుకోలేదని వ్యాఖ్యానించడం విశేషం.అమెరికా ఉపాధ్యక్షుడు మే 9న తనకు ఫోన్ చేశారని.. పాకిస్తాన్ అతిపెద్ద దాడి చేస్తుందని హెచ్చరించారని.. ఒకవేళ అలాంటి దాడికి వారు దిగితే మా చర్య తీవ్రంగా ఉంటుందని చెప్పానని మోడీ వివరించారు.. రాహుల్ గాంధీ విమర్శించారని, ప్రియాంక గాంధీ ప్రశ్నించారని కాదు గాని.. ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాని ఒక క్లారిటీ ఇస్తే దేశ ప్రజలకు కూడా మరింత స్పష్టత వచ్చేది. ఈ విషయంలో ప్రధాని ఎందుకనో అసలు విషయం దాస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు..ఈ ఆపరేషన్ లో భారత్ పై కూడా పాకిస్తాన్ ఎదురుదాడి చేసి జెట్ ఫైటర్స్ ను కూల్చివేసినట్లు ప్రచారం చేసుకోవడం సర్వసాధారణమే. అయితే ఎన్ని జెట్ ఫైటర్స్ మనం కోల్పోవాల్సి వచ్చింది, ఈ విషయంలో ట్రంప్ ఎందుకు జోక్యం కల్పించుకోవాల్సి వచ్చింది. ఆపరేషన్ ను ఆపేయాలని ట్రంప్ అన్న వెంటనే ఎందుకు ఆపాల్సివచ్చిందనే విషయాలపై వివరాలు తెలియచేయాలని కాంగ్రెస్ సభలో కోరింది.

ఈ ఆపరేషన్ తో చావుదెబ్బ తిన్న పాకిస్తాన్ ఇంకా ఒకటి, రెండు రోజులు యుద్ధం ఇలాగే కొనసాగితే తాము నామరూపాలు లేకుండా పోతామని గ్రహించి అమెరికా శరణు వేడినట్లు తెలుస్తోంది. దీంతో స్పందించిన ట్రంప్ ఇక ఆపరేషన్ ఆపివేయాలని ప్రధానిని కోరడం ఆ సమయంలోనే యుద్ధ విరమణ ప్రకటించడంతో ట్రంప్ కోరిక మేరకే యుద్ధం ఆపారనే ప్రచారం జరిగింది. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలని, భారత్ పై ట్రంప్ ఆధిపత్యం ఏంటనే ప్రశ్న కూడా ఉత్పన్నమయ్యింది. ట్రంప్ చేయమంటే యుద్ధం చేయడం, ఆపమంటే ఆపివేయడంలో ఆంతర్యం ఏమిటని కూడా చర్చ జరిగింది. చేయాలనుకున్న ఆపరేషన్ పూర్తిగా చేయకుండానే యుద్ధ విరమణ చేయడంపై కూడా అనుమానాలు వ్యక్తం అయ్యాయి.ఇన్ కెమెరా లో చర్చిస్తే సరిపోతుందిదేశ భద్రతకు సంబంధించిన ఇలాంటి విషయాలపైలోక్ సభలోబహిరంగంగా కాకుండా అంతర్గత సమావేశం నిర్వహించి, ఇన్ కెమెరా లో చర్చిస్తే తప్పేమీ లేదు. యుద్ధం వల్ల శత్రు దేశాన్ని ఏవిధంగా దెబ్బకొట్టారో వివరాలతో పాటు, మనం కూడా ఎంతవరకు నష్టపోయామో కూడా ప్రధాన విపక్ష నేతలకు తెలియచెప్పాల్సిన బాధ్యత కూడా ఉంది అనే వాదన కూడా వినిపిస్తోంది.రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్ దృష్టి ప్రస్తుతం నోబెల్ శాంతి బహుమతిపై పడిందనే ప్రచారం ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా జరుగుతోంది. గతంలో అమెరికా అధ్యక్షులు పెద్దన్న పాత్ర పోషించి ఎలాగైతే నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నరో అదే విధానం తాను అనుసరించి ప్రపంచ చరిత్రలో శాంతిదూతగా నిలిపోవాలని ట్రంప్ కు కొత్త ఆలోచన వచ్చిందని, అందులో భాగంగానే ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా తాను మధ్యవర్తిగా వ్యవహరించి, యుద్ధాన్ని ఆపేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నాడని ఒక వాదన వినిపిస్తోంది. ఆ ప్రక్రియలో భాగంగానే భారత్ ? పాకిస్తాన్ ల మధ్య యద్ధం ఆపివేయాలని తలంపుతో ఆపరేషన్ సింధూర్ విషయంలో ట్రంప్ జోక్యం చేసుకున్నట్లు చెబుతున్నారు. ఈ మధ్యకాలంలో ఏ దేశాల మధ్య ఎక్కడ యుద్ధం జరిగినా ట్రంప్ ఆ యద్ధం ఆపడానికి ప్రయత్నం చేయడం, అందుకు అనుగుణంగా గ్లోబల్ గా ప్రచారం కూడా చేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో ప్రపంచంలో ఎక్కడ యద్ధం జరిగినా ప్రోత్సహిస్తూ వారికి యుద్ధ సామాగ్రి చేరవేసి, దేశాల మధ్య యుద్ధకాంక్షను సొమ్ము చేసుకొన్న అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు శాంతి వచనాలు పలికేందుకు కారణం అదే అని అంటున్నారు. రెండు దేశాల మధ్య యుద్ధం జరగాలి, ఆ యుద్ధం తన ప్రమేయంతో విరమణ అయిందనే ప్రచారం చేసుకోవడం ట్రంప్ పనిగా పెట్టుకున్నారని కొంత మంది విశ్లేషిస్తున్నారు.ఏమైనా ఆపరేషన్ సింధూర్ ద్వారా ట్రంప్ లబ్దిపొందారనే వాదన వినిపిస్తోంది.

# ధర్మస్థలలో బయిటపడుతున్న మృతదేహాలు

## - మిస్టరీ కంటిన్యూ...



**బెంగళూరు – సూర్య వాస్తవం**

కర్ణాటకలోని ప్రముఖ ఆధ్మాత్మిక పుణ్యక్షేత్రం 'ధర్మస్థల' మరణాల మిస్టరీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్ అధికారులకు కేసులో తొలి ఆధారం లభించింది. తవ్వకాల్లో భాగంగా శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలోని ఆరో పాయింట్ వద్ద మానవ అస్థిపంజర అవశేషాలను గుర్తించారు.ఇప్పటివరకు ఈ కేసులో బయటపడిన తొలి ఆధారం ఇదే కావడంతో కేసు దర్యాప్తులో ఉత్కంఠ పెరిగినట్టయింది. అస్థిపంజరం ఆనవాళ్లు చూ స్తుంటే అది ఒక పరుషుడివి అయి ఉండవచ్చని సిట్ అధికారులు భావిస్తున్నారు. అవశే షాలను ఫోరెన్సిక్ బృందం సేకరించి ల్యా చ్‌కు పంపించింది. ల్యాబ్‌లో పరీక్షించిన తర్వాత వాటి వివరాలు బయటికి రానున్నాయి. శ్రీక్షేత్ర సమీపంలోని అటవీ ప్రాంతంలో రెండు దశాబ్దాల్లో అనేక మంది మహిళలు, యువతుల శవాలను పూడ్చి పెట్టినట్టు ఒక మాజీ పారిశ్యుద్ధ్య కార్మికుడు పోలీసులకు ఫిర్యాదు చేయడం సంచలనం రేపింది. దీంతో ధర్మస్థల సాముహిక ఖనన కేసు దర్యాప్తును సిట్ ప్రారంభించింది. ఇప్పటికే మృతదేహాలు పూడ్చి పెట్టిన 15 అను మానిత ప్రదేశాలను పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే.పారిశుద్ధ్య కార్మికుడి ఫిర్యాదు ఆధారంగా కేసు దర్యాప్తు మొదలుపెట్టిన సిట్ అధికారులు అతడిని వెంట తీసు కెళ్లి నేత్రావతి నది స్నానఘట్టానికి అవతలి వైపు ఉన్న ప్రాంతం నుంచి పరిశోధన ప్రారంభించారు. మృతదేహాలను పూడ్చిపెట్టనట్టుగా మొత్తం 13 చోట్లను అతడు గుర్తిం చగా.. ఆ ప్రాంతాల్లో తవ్వకాలు కొనసాగిస్తున్నారు.కాగా బుధవారం వరకు ఐదు ప్రదే శాల్లో మాన అవశేషా లకు సంబంధించిన ఆధారాలు లభించలేదని పోలీసు వర్గాలు ధ్రువీకరించాయి. తాజాగా ఆరో పాయింట్ వద్ద మృతదేహం అవశేషాలు బయటపడడంతో కేసులో కీలక పురోగతి లభించి నట్టయింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవక్షేత్రం. గతంలో అక్కడ పనిచేసిన ఒక పారిశుద్ధ్య కార్మికుడు 1998 నుంచి 2014 మధ్య ఇక్కడ అనేక మంది మహిళలు, యువతులు హత్యకు గురయ్యారని.. వారి మృతదేహాలను తానే పూడ్చి పెట్టానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అవన్నీ అనుమానాస్పద రీతిలో అ దృశ్యమైన వారివని, లైంగిక దాడులకు గురై చనిపోయినట్టు అనుమా నాలు ఉన్నట్టు పేర్కొనడం సంచలనం కలిగించింది.మృతదేహాలను ఎవరు ఖననం చేయమన్నారు? వాటిని ఎవరి సహాయంతో తీసుకువెళ్లేవారు? తదితర ప్రశ్నలపై పారి శుద్ధ్య కార్మికుడి నుంచి సిట్ అదికారులు వివరాలు అడిగి తెలుసుకుం టున్నారు. ప్రస్తుతం దీనిపై దర్యాప్తు కొనసాగుతోంది.

# కమలం వైపు ..వైసీపీ నేతలు



**విజయవాడ – సూర్య వాస్తవం**

రాజకీయం చేయగలం. లేకుంటే చాలా కష్టం. అయితే అధికారంలో ఉన్నప్పుడు చాలా బ్యాలెన్స్ గా వెళ్లాలి. లేకుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పట్టిన గతే పడుతుంది. అధికారం ఉన్నప్పుడు కన్ను మిన్ను కానరాకుండా.. ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటారు. తీరా అధికారం కోల్పోయాక రాజకీయ ప్రత్యర్థులకు టార్గెట్ అవుతారు. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో జరుగుతోంది అదే. అధినేత జగన్మోహన్ రెడ్డి మనమే అధికారంలోకి వస్తాం.. అందరి పని తేల్చుదాం అంటూ చెబుతున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది. గ్రౌండ్ రియాలిటీ షోలో తాజా మాజీలు ఉన్నారు. తాము చేసిన తప్పులు వారికి తెలుసు. అందుకే చట్టం తమ ఇంటి వరకు వస్తుందని ఎక్కువమంది భయపడుతున్నారు. సేఫ్ జోన్ లోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు రెడ్ బుక్ వెంటాడుతోంది. ఎంతలా అంటే అదే బుక్ పై విమర్శలు చేస్తున్న వారు సైతం భయపడే అంత. పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి లాంటివారికే దిక్కులేదు. మన పరిస్థితి ఏంటన్న వారు ఉన్నారు. అనవసరంగా అప్పట్లో దూకుడుగా వ్యవహరించి ఇబ్బందులు తెచ్చుకున్నామన్నవారు ఉన్నారు. వాస్తవానికి లోకేష్ రెడ్డి బుక్ ను చాలా తేలిగ్గా తీసుకున్నారు. కానీ ఇప్పుడిప్పుడే ఒక్కొక్కరికి సీన్ అర్థం అవుతోంది. అప్పట్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ధీటుగా సమాధానం చెప్పేందుకు.. కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు లోకేష్ రెడ్ బుక్ రాస్తున్నట్లు ప్రకటించారు. అయితే అప్పట్లో లోకేష్ సైతం బాధితులే. ఒక మాజీ ముఖ్యమంత్రి కుమారుడిగా, మాజీ మంత్రిగా పాదయాత్ర చేస్తుంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు ఆయననే ఇబ్బంది పెట్టాలంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అప్పుడే రెడ్ బుక్ రాసుకున్నారు లోకేష్. ఆ పుస్తకం పని ప్రారంభం కావడంతో తమ వరకు వస్తుందని ఎక్కువమంది నేతలు భయపడిపోతున్నారుప్రస్తుతం ఈ కేసుల నుంచి తప్పించుకోవాలంటే కూటమి పార్టీల్లో చేరడం ఉత్తమమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఒక నిర్ణయానికి వస్తున్నారు. ఇందులో తాజా మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు కూడా ఉన్నారు. అవసరం వరకు జనసేనతో పాటు టిడిపి వైసిపి నేతలను ఆకర్షించింది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మిగిలిపోయిన నేతలంతా ఒకప్పటి దూకుడు నేతలే. వారికి తెలుగుదేశంతో పాటు జనసేనలో ఆప్షన్ లేదు. తమ ముందు కనిపిస్తోంది భారతీయ జనతా పార్టీ. పైగా ఏపీలో బలహీనంగా ఉంది. పార్టీలోకి వస్తామంటే వద్దనడం లేదు. అందుకే మూకుమ్మడిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బిజెపిలో చేరేందుకు రెడీ అయి పోతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కేసులు తప్పవని భావిస్తున్న నేత లంతా బిజెపిలోకి క్యూ కడుతు న్నట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీలో ఉన్న తమ పాత స్నేహి తుల ద్వారా ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ఉంది. జగన్ చుట్టూ ఉన్న నేతలతో పాటు అప్పటి అధికారులు, సలహాదారులంతా జైలుకు వెళ్లారు. మరికొందరు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఓ 16 మంది పెద్ద తలకాయలు బిజెపిలోకి( వెళ్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం నడుస్తోంది. ప్రస్తుతం వారంతా సేఫ్ జోన్ వెతుక్కుంటూ బిజెపిలోకి వెళ్తున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఇది పెద్ద ఎదురుదెబ్బ. ఆ పార్టీ శ్రేణులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే అవకాశం ఉంది. అందుకే బిజెపిలోకి వైసిపి నేతల చేరికకు చంద్రబాబు సైతం ఓకే చెప్పినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే ఏపీలో ఒకేసారి రాజకీయ ప్రకంపన రేగే అవకాశం కనిపిస్తోంది.

# శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు



**తిరుమల – సూర్య వాస్తవం**

తిరుమలలో వసతి సమస్యను అధిగమించేందుకు టీటీడీ ఎన్నో ప్రయత్నాలు చేస్తోంది. భక్తులకు వసతి ఇబ్బందులు రాకుండా ఎన్నో చర్యలు చేపడుతోంది. అందులో భాగంగానే కొన్ని కీలక నిర్ణయాలు కూడా తీసుకుంటుంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పులు చేస్తూ ఈ మేరకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమల శ్రీవారిని శ్రీవాణి టికెట్లను కొనుగోలు చేసి స్వామి వారి దర్శనం చేసుకునే భక్తులకు వసతి సమస్య రాకుండా ప్రయత్నిస్తోంది. శ్రీవాణి దర్శన సమయాల్లో మార్పు చేయాలని నిర్ణయించింది.ప్రస్తుతం ఉదయం 10 గంటలకు ఉన్న దర్శన సమయాన్ని సాయంత్రం 4.30 గంటలకు మార్పు చేసింది. ఏ రోజుకు ఆ రోజు శ్రీవాణి దర్శన టికెట్ల జారీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఆఫ్ లైన్‌లో శ్రీవాణి దర్శన టికెట్లు పొందే భక్తులకు అదే రోజు దర్శనం కల్పించనుంది. తిరుమలలో దర్శన సమయాల్లో మార్పులు చేస్తున్నట్లు ప్రకటించింది. తిరుమలలోని గోకులం గెస్ట్ హౌస్ లో అధికారులతో సమావేశం నిర్వహించిన టిటిడి అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.తిరుమలలో వసతి గృహాలపై భారం తగ్గించేందుకు ప్రయత్నం చేస్తున్న టిటిడి.. ఆగస్టు 1 నుంచి నూతన విధానం అమలు చేయనుంది. తిరుమలలో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవాణి టికెట్లను జారీ చేయనుంది. రేణిగుంట విమానాశ్రయంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు దర్శన టికెట్లు జారీ చేయనుంది. తిరుమలలో ఆఫ్ లైన్ ద్వారా 800 టికెట్లు, రేణిగుంట విమానాశ్రయంలో 200 టికెట్లు జారీ చేస్తున్న టీటీడీ ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ ద్వారా ఆక్టోబర్ 31 వరకు ఆన్ లైన్ లో శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు మాత్రం యథావిధిగానే ఉదయం 10 గంటలకే దర్శనానికి అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. నవంబర్ 1వ నుండి ఆఫ్ లైన్, ఆన్ లైన్ శ్రీవాణి టికెట్లను పొందిన భక్తులకు తిరుమలలోని వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద సాయంత్రం 4.30 లకు రిపోర్టింగ్ సమయం కేటాయిస్తోంది. శ్రీవాణి టికెట్ ల ద్వారా టిటిడి కి రోజు రూ. కోటిన్నర ఆదాయం వస్తుండగా ఏటా దాదాపు రూ. 500 కోట్లు వస్తోంది. శ్రీవాణి దర్శన సమయంలో మార్పు పై తీసుకున్న నూతన విధానం ఆగస్టు ఒకటి నుంచి 15 వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయాలని టిటిడి భావిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం వల్ల శ్రీవాణి టికెట్ దర్శనం కోసం భక్తులకు సుమారుగా 3 రోజుల సమయం పడుతున్నట్లు టీటీడీ గుర్తించింది. దీంతో వసతిఇబ్బంది, సమయం వృధా కాకుండా ఉండేందుకు కొత్త ఆలోచనకు టీటీడీ శ్రీకారం చుట్టినట్టు తెలుస్తోంది. నూతన విధానం తో భక్తులకు త్వరగా శ్రీవారి దర్శనం చేసుకునే వెసులుబాటు కలుగుతోందని భావిస్తోంది.

# సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలి

**-లింగ నిర్ధారణకు పాల్పడేవారిపై కేసులు నమోదు చేయండి**
**- కలెక్టర్ టి.ఎస్.చేతన్**



**శ్రీసత్య సాయి బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** లింగ నిష్పత్తిలో అసమానతలను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధ్యక్షతన పిసిఎ ఎన్డిటీ (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన) పై..జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ...బాలల లింగ నిస్పతిని గమనిస్తే.. బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కు వగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి.. సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు.స్కానింగ్ సెంటర్లలోను, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలు చేయడం.. ఆడ పిల్ల వద్దంటూ.. కుటుంబంలో ఎవరైనా వేధింపులకు గురి చేస్తుంటే పూర్తి ఆధారాలతో తెలియచేయాలన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు, వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి.. కఠిన శిక్షను అమలు చేయాల న్నారు. అలాగే ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, భ్రూన హత్యలకు సహకరించిన వారికి కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎక్కడైనా, ఎవరైనా..అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగనిర్ధారణ పరీక్షలు, భ్రూణహత్యాలు, గర్భస్రావాలు జరగ కుండా ఆపాలని, అందు కోసం ప్రజల్లో విస్తృత ప్రచారం,అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా.. అంగన్వాడీ వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, మహిళా సంరక్షణ కార్యదర్శిలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలన్నారు.స్కాన్ సెంటర్లు, నర్సింగ్ హోములు, ప్రైవేట్ ఆసుపత్రులపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పిసిపీఎన్డిటీ చట్టం ప్రకారం ప్రతి స్కాన్ సెంటర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని, ప్రతి స్కానింగ్‌కు సంబంధించి పూర్తి డాక్యుమెంటేషన్ ఉండాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ఓ డా. ఎస్. ఫిరోజా బేగం, డిఎస్పీ ఆదినారాయణ, ఐ సి డి ఎస్ పిడి, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బొప్పాయి పంట రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తాం

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** బొప్పాయి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రైతులు, దళారీ వ్యవస్థ, వ్యాపారస్తులతో సమన్వయం చేసి రైతుకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రైతులతో అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలం హార్టికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో బొప్పాయి రైతులు, రైతు సంఘాలు, ట్రేడర్స్ వ్యాపారస్తులతో ధరలపై నిర్వహించిన అవగాహనా సదస్సు కార్యక్రమంలో రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, కుడా చైర్మన్ ముక్కారూపానంద రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ త్వరగా దెబ్బతినే బొప్పాయి పంటకు రైతులు, దళారీ వ్యవస్థ, వ్యాపారస్తులతో సమన్వయం చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దళారీ వ్యవస్థ రైతులను మోసం చేస్తున్నట్లు, తూకాల్లో తేడాలు ఉన్నట్లు పలువురు అభిప్రాయాలు వ్యక్తపరిచారని వాటన్నింటినీ బేరీజు వేసుకుని రైతుకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఇదే జిల్లాలో పీలేరులో ఒక రేటు, మదనపల్లిలో మరో రేటు ఉందని దళారులందరూ సిండికేట్ వేసి ఈ ప్రాంతంలో ధరలు తగ్గించారనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో విచారించి రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మామిడి టెక్నిక్ తరహాలో బొప్పాయి పంట రైతులకు నష్టం చేకూరిస్తే సంబంధిత దళారీ వ్యవస్థపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. బొప్పాయి వ్యాపారస్తులు, సేట్లు సిండికేట్‌గా ఏర్పడి ధరలు భారీగా తగ్గిస్తున్నారన్న అంశంపై పూర్తి స్థాయిలో విచారించి దళారుల మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఢిల్లీ నుంచి పంట కొనుగోలు చేసే వ్యాపారస్తులు దళారులకు కిలో 12 రూపాయలు చొప్పున చెల్లిస్తున్నామని అయితే రైతుకు ఏడు రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారన్నారు. అనధికారిక దళారులు ఉండటం, ఆ దళారులకు సబ్ దళారులు ఉండడం, రవాణా, సూటులో తేడాలు, హమాలీ ఇతర ఖర్చులు తదితర కారణాలు వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. రైతులు, దళారులు, కొనుగోలు చేసే వ్యాపారస్తుల బృందాలతో సమస్యలు తెలుసుకొని రైతులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తూకాల్లో మోసాలు జరగకుండా చూడడంతో పాటు కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో చెక్పోస్టులు చెక్పోస్టులు ఏర్పాటు చేయించి ఏ లారీ ఎలా వెళ్తుంది అనే విషయాలను కూడా వెలికి తీస్తామన్నారు. రైతులకు నష్టం కలిగించే వ్యవస్థపై దృష్టి సారించి ఆ మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు వివరించారు. ప్రభుత్వం కూడా ఈ అంశంపై దృష్టి సారించిందని వచ్చే వారంలోగా బొప్పాయి పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు వివరించారు. మామిడి టెక్నిక్ తరహాలో రైతులను మోసం చేసే వ్యవస్థను ఎలాంటి పరిస్థితుల్లో వదిలే ప్రసక్తే లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బొప్పాయి పంట పక్వ దశకు రాకముందే కోతలు కోయవద్దని రైతులకు సూచించారు. ఈ సదస్సులో జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి, ఎడీలు, కోడూరు తాసిల్దారు ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యవంతమైన సమాజానికి తల్లిపాలు శ్రేయస్కరం



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తల్లిపాలు దోహదపడతాయని సూపర్వైజర్ దాదిబి అన్నారు. తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా శుక్రవారం చింతకుంటవాండ్లపల్లి అంగనవాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంను నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ1 నుండి 7వ తేదీ వరకు మండల, గ్రామస్థాయిల్లో తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతా యన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్లు వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. రెండేళ్ల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలనీ ప్రతి పల్లెలోనూ తల్లిపాల ప్రాముఖ్యతపై చర్చ జరగాలన్నారు. పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు.అంతకుముందు మంది గర్భిణులకు సీమంతం నిర్వహించి చీరలు, పండ్లు, పసుపు కుంకుమ, బాలామృతం, రేషన్‌ను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్వైజర్ దాది బి కార్యకర్త అయిషా, స్వప్న హెల్త్ సూపర్వైజర్ మనీ ఆశా వర్కర్లు ఏఎన్ఎం స్వప్న, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రెప్పపాటులో కబళించిన మృత్యువు

**- ఘటనా స్థలంలోనే యువకుడు మృతి**
**- మరొకరికి తీవ్ర గాయాలు**



**కుప్పం- సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** రెప్పపాటులో రోడ్డు దాటేస్తామన్న ధీమాతో కుప్పం బైపాస్‌లో వేగంగా దూసుకొస్తున్న లారీకి అడ్డంగా వెళ్లి ఇద్దరు యువకులు ప్రమాదానికి గురైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. కుప్పం డి.ఎస్.పి బి పార్థసారథి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కుప్పం మండలం తంజంకొట్టాలు గ్రామానికి చెందిన రాజప్ప కుమారుడు గౌతం(20),తన స్నేహితుడు కుప్పం పట్టణానికి చెందిన మదీనావలి కుమారుడు అహ్మద్(19) తో కలసి స్థానిక బైపాస్ రోడ్డు దాటుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.తమిళ నాడు వైపునుండి కోళ్ళ దాణా లోడ్ తో వికోట వైపు వెళుతున్న లారీ వీరిని ఢీకొంది.దీంతో కుప్పం ప్రధాన రహదారిపై బైపాస్ రోడ్డు లో ఈ ప్రమాదం జరగడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ ఘటనలో గౌతం ప్రమాదం స్థలిలోనే మృతి చెందాడు. గాయపడ్డ అహ్మద్‌ను పోలీసులు హుటాహుటిన 108 అంబులెన్స్ లో స్థానిక పిఈఎస్ మెడికల్ కళాశాలకు తరలించారు. అనంతరం ప్రమాద ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీవో కార్యాలయంలో మంత్రి మండిపల్లి ఆకస్మిక తనిఖీ




**కడప-సూర్య వాస్తవం, ఆగస్టు 01:** కడప జిల్లా పరిధిలోని ప్రొద్దుటూరు పట్టణంలో ఉన్న (ఆర్టీవో) ప్రాంతీయ ఉప రవాణా కార్యాలయాన్ని శుక్రవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, అక్కడ ఉన్న ఆర్టీవో అధికారులను, సిబ్బందితో మాట్లాడి ఆ శాఖలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అధికారులు, అనాదికారులు పాల్గొన్నారు.

# వరి సాగుపై రైతులకు సూచనలు



**పామిడి -సూర్య వాస్తవం, ఆగస్టు 01:** పామిడి మండల వ్యాప్తంగా వరి పంట సాగు చేసే రైతులు కొన్ని జాగ్రత్తలు సూచనలు పాటిస్తే అధిక దిగుబడిని పొందవచ్చని శుక్రవారం మండల వ్యవసాయాధికారి విజయ్ కుమార్ పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు సోదరులు వరి నాట్లు వేసేటప్పుడు నార యొక్క కొసలు తుంచి నాటు వేసుకోవాలని ఆయన తెలిపారు.నారను సూడోమోనోపాస్ ద్రావణంలో శుద్ధి చేసుకోవాలన్నారు. త్వరలోనే సహకార, సంఘాల నుంచి రైతు సేవా కేంద్రాలకు యూరియా,డిఎపి అందుబాటులోకి తెస్తామని,రైతులెవ్వరూ ఆంధోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. పంట ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నదని గుర్తించాలని కోశారు. మధ్యవర్తులు ఎవరైనా కృత్రిమ విదానాలు సృష్టించినా,రైతులకు పంటలపై నష్టం కలిగించే సూచనలు సలహాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నానో యూరియా, నానో డిఎపిని వాడుటకు రైతులు అలవరచు కోవలసిందిగా తెలిపారు.

# ఆసుపత్రుల పనితీరు మెరుగుపరచాలి

**- కలెక్టర్ టీఎస్ చేతన్**

**శ్రీ సత్య సాయి బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 01:** జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి, నాణ్యతను మెరుగుపరచాలని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో డిస్టిక్ క్వాలిటీ అస్సూరెన్స్ కమిటీ మీటింగ్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ఆసుపత్రుల పనితీరు, వాటిని ఎలా అభివృద్ధి చేయాలని అందరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ నాణ్యత పరిమాణాలను అభివృద్ధి కొరకు చేయవలసిన పనులను, కన్స్ట్రక్షన్ లోని ఆస్పత్రుల పరిమితిని వాటికి కావలసిన స్థితిగతులను చర్చించి తగు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. కార్య క్రమంలో కేంద్రం సర్టిఫై చేసిన ఆసుపత్రులు ఎన్‌జిఏఎస్, లక్ష్యం సర్టిఫై అయినా ఆసుపత్రులకు ఏరియా ఆసుపత్రి కదిరి, హిందూపూర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్స్,( సబ్ సెంటర్స్)కి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 26 ఆసుపత్రులు, డిసిహెచ్ఎస్ పరిధిలో 2 ఆసుపత్రులకు అవార్డులు ఇవ్వడం జరిగింది. అలాగే కార్యక్రమంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గోడ పత్రాన్ని కలెక్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజా బేగం, డి సి హెచ్ ఎస్ మధుసూదన్, డి ఐ ఓ నాగేంద్ర నాయక్, అవార్డులు పొందిన డాక్టర్లు, ఎమ్మెల్ హెచ్ పీ లు, ఏఎన్ఎంలు, హాస్పటల్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం



**కదిరి - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఆర్థిక శాస్త్ర విభాగంలో (ఎకనామిక్స్ డిపార్ట్మెంట్) కదిరి రూరల్ మండలం చిప్పలమడుగు చెందిన మారక రాజ్యలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం చేశారు. ప్రొఫెసర్ జి వెంకట్ నాయుడు ఆధ్వర్యంలో ఫార్మర్స్ సూసైడ్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ విత్ స్పెషల్ రెఫ్రెంటీస్ టూ సూసైడ్ అఫ్ గ్రౌండ్ డేట్ ఫార్మర్స్ ఇన్ అనంతపురం డిస్టక్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రైతుల ఆత్మ హత్యలు ముఖ్యంగా అనంతపుర్ జిల్లాలోని వేరుశెనగ రైతులు ఆత్మహత్యల పై ప్రత్యేక సూచన అనే అంశం పైన పరిశోధన చేసినందుకు గాను శ్రీమతి మారక రాజ్యలక్ష్మికి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగినది. పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పలు పరిశోధన పత్రాలు సమర్పించారు, డాక్టరేట్ పొందినందుకు గాను పలువురు ఆచార్యులు నాన్ టీచింగ్ ఉద్యోగులు స్నేహితులు అభినందించారు,

# పేదింటి బిడ్డకు కానిస్టేబుల్ ఉద్యోగం



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** రెక్కాడితే గానీ డొక్కాడని ఓ పేదింటి బిడ్డకు పోలీస్ ఉద్యోగం వరించింది. పత్తికొండ కు చెందిన కౌలుట్లయ్య, లక్ష్మీదేవి ల కుమారుడు బోయ శివ తల్లి ఆకుకూరలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తూ కొడుకును చదివించుకుంది. బోయ శివ పట్టుదలతో చదివి కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. చిత్తశుద్ధితో ప్రణాళికా ప్రకారం చదివితే విజయం తప్పక లభిస్తుందనీ బోయ శివ నిరూపించాడు.

## స్వాతంత్ర్య సమర యోధుడు
## బాలగంగాధర్ తిలక్ 105వ వర్ధంతి



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** గుత్తి పట్టణంలోని ఫుట్బాల్ గ్రౌండ్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో పెన్షనర్స్ అసోసియే షన్ ప్రెసిడెంట్ అబూబాకర్,అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు ఆధ్వర్యం లో బాల గంగాధర్ తిలక్ 105వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో బాలగంగాధర్ తిలక్ చిత్ర పటాల కు సెక్రెటరీ రామ్ మోహన్,అదన పు కార్యదర్శి జెన్నే కుల్లాయి బా బు పూలమాల వేసి నివాళు ల ర్పించారు.ఈ కార్యక్రమం లో అ దనపు కార్యదర్శి జెన్నే కుల్లాయి బాబు మాట్లాడుతూ వీరు జాతీ యోద్యమ పితగా పేరు తెచ్చుకు న్న బాల గంగాధర్ తిలక్ మహా రాష్ట్రకు చెందిన ప్రముఖ స్వాతం త్ర్య సమరయోధులు, సంస్కృత పండితులు ఉపాధ్యాయులు. వీరు స్వరాజ్యం నా జన్మ హక్కు నే ను దాన్ని పొంది తీరుతాను"అని నినదించారు. 1916లో హోమ్ రూల్ లీగ్ ను స్థాపించి మధ్య భారత దేశంలో ప్రతి గ్రామంలో నూ తిరిగి దాని లక్ష్యాలను వి వరించారు.1920 లొ వీరు చని పోయినపుడు జాతీయ ఉద్యమం చుక్కాని లేని నావ అవు తుందని చాలా మంది భయప డ్డారు అని అదనపు కార్యదర్శి జెన్నే కుల్లాయిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అ బూబాకర్,సెక్రెటరీ రామ్ మోహ న్,అదనపు కార్యదర్శి జెన్నేకు ల్లాయిబాబు, షైక్షావలి, నారాయ ణరెడ్డి, చెన్నారెడ్డి, గోవిందప్ప,నా రాయణ శెట్టి, దేవదాస్, మద్దులేటి, నరసింహులు మొదలగు వారు పాల్గొన్నారు.

## గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** గుత్తి ప్రభుత్వ ఆసుపత్రి నందు గుంతకల్ నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తల్లి కీ.శే.శ్రీమతి శారదమ్మ, గుమ్మనూరు నారాయణ స్వామి భార్య కీ.శే.శ్రీమతి త్రివేణి జ్ఞాపకార్థం.45 వ శుక్రవారం గుత్తి పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత పౌష్టిక భోజన కార్యక్రమం.ఈ రోజు 01- 08-2025 వ తేది గుత్తి మండలం తొండపాడు గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ మండ్ల ఓం ప్రకాష్,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలలో ఉన్న నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను సందర్శించిన
## టిఎన్‌యుఎస్ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు

**శ్రీసత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం ఆగస్టు 01:** శ్రీ సత్య సాయి జిల్లా నల్లమాడ మండల కేంద్రంలోని బిసి బాలుర వసతి గృహాన్ని శ్రీసత్య సాయి జిల్లా టీఎన్ యుఎస్ జిల్లా అధ్యక్షులు పెద్దపోతు రవీంద్రనాయుడు



సందర్శించారు.హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కొందరు రవీంద్రనాయుడు దృష్టికి తీసుకురావడంతో ఆయన హాస్టల్ ను సందర్శించి విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందించే భోజనం మెనూ గురించి మంచి నీటి వసతి మరుగుదొడ్లు సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసు కున్నారు. పడుకోవడానికి మంచాలపై బెడ్స్ కూడా లేకపోవడాన్ని వసతి గృహానికి రక్షణగా కాంపౌండ్ వాల్ లేకపోవడం బాధాకరమన్నారు. హాస్టల్ కు రెగ్యులర్ హాస్టల్ వార్డెన్ ను నియమించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు ఈ సమస్యలను బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకువెళ్లి వివరించనునట్లు పేర్కొన్నారు.

## మున్సిపాలిటీలో
## సీనియర్ అసిస్టెంట్‌కు ఘన సన్మానం

**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** గుత్తి మున్సిపల్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న బి. రవి కిరణ్‌ను మేనేజర్ గా పదోన్నది పొంది మం డపేట మున్సిపాలిటీకి ట్రాన్స్ఫర్ అయ్యారు. రవి కిరన్ గుత్తి ము న్సిపాలిటీ యందు 2015 నుండి 2019 వరకు మరియు 2024 నుండి ప్రస్తుతం వరకు విధులు ని ర్వహిస్తున్నారు.మేనేజర్ గా పదో న్నతి పొందిన రవికిరన్‌ని మున్సిపల్ కమిషనర్ జబ్బార్ మియా, మున్సిపాలిటీ అధికా సురులు,సహా ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. కమిషనర్ ప ట్టు శాలువ కప్పి,పుష్పగుచ్ఛం అందించి రవి కిరణ్ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక కార్యక్ర మం నిర్వహించి ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది,అధి కారులు పెద్ద ఎత్తున పాల్గొని అ భినందనలు తెలిపారు.ప్రజల సం క్షేమానికి అంకితంగా సేవలందిం చిన రవి కిరణ్‌కు పదోన్నతి రావడం మున్సిపాలిటీకి గర్వకారణంగా భావిస్తున్నామని కమీషనర్ బి.జబ్బార్ మియా రవికిరన్ సేవలను కొనియాడారు.



## మేనేజ్మెంట్ విభాగపు ఫలితాల్లో
# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అద్భుత విజయం

**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 01:** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల మేనేజ్మెంట్ విభాగం (ఎంబీఏ) విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేషమైన విజయాన్ని అందుకున్నారు. ఇటీవల యూనివర్సిటీ విడుదల చేసిన ఎంబీఏ మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించి, అగ్రస్థానాల్లో నిలిచారు. ఈ సందర్భంగా శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి ఒక ప్రకటనలో మాట్లాడుతూ, బి.అమృత 85 శాతం మార్కులతో ప్రథమ ర్యాంకు, ఎస్. రుమానా 81.62 శాతం మార్కులతో ద్వితీయ ర్యాంకు, డి. శ్రావణి 81.12 శాతం మార్కులతో తృతీయ ర్యాంకు సాధించి యూనివర్సిటీ స్థాయిలో అగ్రగాములుగా నిలిచారని వెల్లడించారు. ఈ ఘన విజయం విద్యార్థుల కృషి, అధ్యాపకుల మార్గదర్శకత మరియు కళాశాల కల్పిస్తున్న విద్యా మౌలిక వసతుల ఫలితమని పేర్కొన్నారు. ఫలితాల సాధనలో భాగమైన అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థికి నైపుణ్యాభివృద్ధికి అవసరమైన వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, ప్లేస్‌మెంట్ శిక్షణలు మరియు పరిశ్రమలకు అనుగుణమైన శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అందిస్తున్నట్లు వివరించారు.విద్యార్థులకు పఠనంలో అంకితభావం,




క్రమశిక్షణ అవసరమని, ప్రతి విద్యార్థి తన లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విజయం సాధించడానికి కృషి తప్పనిసరి అని, ఈ విజయవంతమైన విద్యార్థులను ఆదర్శంగా తీసుకుని ఇతరులు కూడా ఉత్తమ ఫలితాల సాధనకు ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకట రమణ, మేనేజ్మెంట్ విభాగాధిపతి కొత్తపల్లి ఇంతియాజ్, ఇతర అధ్యాపక బృందం విజయం సాధించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. వారు మేనేజ్మెంట్ విభాగ విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, కళాశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నతంగా తీసుకెళ్లే దిశగా కొనసాగుతామని పేర్కొన్నారు. శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల ఎప్పటికప్పుడు విద్యా నాణ్యతను మెరుగుపరచడంలో ముందుండి, విద్యార్థుల భవిష్యత్తుకు మేలైన వేదికగా నిలుస్తోందని, ఈ విద్యా సంస్థలో విద్యను అభ్యసించడం ద్వారా విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యవృద్ధి, పరిశ్రమల అవసరా లకు అనుగుణమైన సామర్థ్యాల కలిగినవారిగా తీర్చిదిద్దబడుతున్నారని వారు తెలిపారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను
# పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలి

- అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతగా పూర్తి చేయాలి
- అభివృద్ధి కార్యక్రమాలపై ఆకట్టుకునేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు చేయాలి
- జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఈ నెల 15న స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగే 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో కన్నుల పండుగగా నిర్వహించి విజయ వంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సంయుక్త కలెక్టర్ సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు బాధ్యతా యుతంగా కృషి చేయాలన్నారు. వేడుకలలో అధికా రులకు కేటాయించిన విధులు సమన్వయంతో పక్కాగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిధులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సూచించారు. ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు అందరికీ పంపించాలన్నారు. పెరేడ్ మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు సంబంధించిన



ఏర్పాట్లను కన్నుల పండుగ సాగేలా సంసిద్ధం చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ప్రభుత్వ అభివృద్ధి పథకాల కార్యక్రమాలను ప్రతిబింబిస్తూ వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శన ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్య వేక్షించాలని ఆర్డిఓ, తహసీల్దార్, మునిసిపల్ కమీషనర్ లకు సూచించారు. జాతీయ జెండా ఎగరవేయుట, వేదిక అలంకరణ, సీటింగ్ ఏర్పాట్లు, త్రాగునీటి ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఉద్యోగులకు ప్రశంసా పత్రాల జారీ, ప్రోటోకాల్ మేరకు ఆహ్వాన పత్రికలు పంపిణీ తదితర అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి పలు సూచనలు జారీ చేశారు. రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుంచి వచ్చే విద్యార్థులకు స్నాక్స్, వాటర్ బాటిల్స్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పి వెంకట రత్నం, డిఆర్ఓ మధు సూదనరావు, ఆర్డిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతున్న పింఛన్

**రాయదుర్గం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ అటు సమాజంలో ఇటు కుటుంబం లోనూ పేదోళ్ల ఆత్మ గౌరవాన్ని పెంచుతోందని శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మంది పేదలకు ఈనెల నుండి కొత్త పెన్షన్లు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. రాయ దుర్గం నియోజకవర్గంలో 637 మందికి కొత్త పెన్షన్లు మంజూరయ్యాయనీ శుక్రవారం రాయదుర్గం మండలం, 74- ఉడేగోళం గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పేర్కొన్నారు. కొత్త పింఛన్లతో ప్రతి నెల సుమారు రూ.25 లక్షలు అదనంగా పేదలకు అందుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోనే 37,050 మందికి రూ.16 కోట్ల 13 లక్షలు ప్రతినెల ఇవ్వటం జరుగుతొందన్నారు. వృద్ధులకు, వితంతువులకు, దివ్యాం గులకు, మంచానబడిన అస్వస్థులకు ఈ సొమ్ము



అందిస్తున్నట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులు వెంటా డుతున్నా... ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు పంచుతున్న ప్రభుత్వం భారత దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మేనని గర్వంగా చెపుతున్నామన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశు ద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్ర బాబుకు పేదలపై ఉన్న ప్రేమాభిమానాలు తెలియ చేస్తోందన్నారు. లక్షలాది మంది లబ్ధిదారులకు ప్రతి నెల ఇంటి వద్దకే వెళ్ళి అందజేయడం జరుగుతోందన్నారు. ఒకవేళ ఒకటో తేదీ ఆదివారం వస్తే... 30వ తేదీ శనివారం ఒకరోజు ముందే పెన్షన్లు పంపుతున్నట్లు వివరించారు. రాష్ట్రంలో కొలువుదీరిన ఎన్డీఏ కూటమి ప్రభు త్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు పేదల ఆశీస్సులు, బడుగు, బలహీన వర్గాల ఆదరాభి మానాలు చిరకాలం దండిగా, మెండుగా ఉంటాయని తాను బలంగా విశ్వసిస్తునానన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కరుబ హనుమంతు, మాజీ జెడ్పిటిసి విజయ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జి వాల్మీకి సిద్ధప్ప,కాటా వెంకటేశులు,గురు సిద్ధప్ప తదితరులు పాల్గొన్నారు.



# 'సుపరిపాలనలో తొలి అడుగు' 100శాతం పూర్తి

- 101010 నివాసాల వద్దకు నేరుగా వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించిన టీడీపీ నాయకులు
- పార్లమెంట్‌లో మొదటి స్థానంలో నిలిచిన అనంతపురం నియోజకవర్గం
- పార్టీ శ్రేణులను అభినందించిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- మనం ప్రజలకు మరింత మంచి చేసేలా పని చేద్దామని పిలుపు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి టిడిపి కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోకవర్గంలో వందశాతం పూర్తైంది. అనంతపురం పార్లమెంట్ లోనే అర్బన్ నియోజకవర్గం తొలి స్థానంలో నిలిచింది. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు నియోజకవర్గంలో ఒక లక్షా వెయ్యి పది 101010 ఇళ్ల వద్దకు టీడీపీ నాయకులు కార్యకర్తలు నేరుగా వెళ్లారు. ఆ ఇంటి సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివరించి రిజిస్ట్రేషన్ కూడా చేశారు. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరిని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వంద శాతం పూర్తి చేయడానికి కష్టపడిన క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ ఇన్ ఛార్జ్ లను, అనుబంధ కమిటీల నాయకులను, కుటుంబ సాధికార సారథులు, టిడిపి నాయకులు, కార్యకర్తలను అభినందించారు. నెల రోజుల పాటు నాయకులంతా తనతో పాటు ప్రజల మధ్యనే ఉండి..ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. వైసీపీ నాయకుల విషప్రచారాన్ని, కుట్రలను ఎదుర్కొంటూ టిడిపి శ్రేణులు ముందుకు కదిలారన్నారు. ఈ కార్యక్రమం ప్రారంభం రోజు చెప్పిన విధంగా అనంతపురం పార్లమెంట్ లో మనం అగ్రస్థానంలో నిలిపాన్నారు. ఏడాది పాలన పై అన్ని చోట్ల మనకు మంచి స్పందన వచ్చిందని.. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా ప్రజలు చెప్పారన్నారు. వీటి పరిష్కారానికి నాతో పాటు టిడిపి నాయకులంతా కృషి చేద్దామన్నారు. ప్రజలకు మనం మరింత మంచి చేసేలా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో మనకు ఓట్లు వేశారని.. వారికి మనం బాధ్యతగా ఉండాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు...

# కీటక జనిత వ్యాధులపై అవగాహన

**- జిల్లా మలేరియా అధికారి మనోరమ**



**చెన్నూరు- సూర్య వాస్తవం, ఆగస్టు 01:** గ్రామీణ ప్రాంత ప్రజలు కీటక జనిత వ్యాధులపై అదేవిధంగా వర్షా కాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏదైనా ఆరోగ్య సమస్య వచ్చిన వెంటనే స్థానిక ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని జిల్లా మలేరియా అధికారి మనోరమ, రూరల్ హెల్త్ ట్రైనింగ్ వైద్యాధికారి డాక్టర్ సాయి చందన అన్నారు. ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి మనోరమ ఆధ్వర్యంలో చెన్నూరు సచివాలయం-3 పరిధిలోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం( సిహెచ్ సి) నందు అలాగే కే ఓ ఆర్ కాలనీ నందు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలను సిహెచ్ సి లో సమావేశపరిచి డాక్టర్ సాయిచందన కీటక జనిత వ్యాధులు, ఫ్రైడే డ్రై డే ప్రాముఖ్యత గురించి ప్రజలకు తెలియజేశారు. అలాగే కాలంలో వచ్చే సీజన్ వ్యాధులు చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్, మెదడువాపు, వంటి జబ్బులే కాకుండా బోదకాలు వంటి ప్రబలే అవకాశం ఉందన్నారు. వీటిపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ, వాటి నివారణ గురించి తెలియజేశారు. సబ్ యూనిట్ అధికారి మురళీధర్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలు ముఖ్యంగా తమ ఇంటి పరిసరాల చుట్టూ నీరు నిలువ లేకుండా చూడాలని తెలిపారు. ఇంటి పరిసరాలలో వ్యర్థాలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అలాగే ఇంటి వద్ద ఉన్న నీటి తొట్లు, ట్యాంకుల పైన, సంపుల పైన మూతలు అమర్చుకో వాలన్నారు. తెరిచి ఉండడంతో దోమలు అక్కడ చేరి మరింత వ్యాప్తి అవకాశం ఎక్కువగా ఉందని ఇలాంటి వాటిపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన తెలియజేశారు. అలాగే కె.ఓ.ఆర్ కాలనీ యందు ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, కలిసి లార్వా సర్వే, ఫీవర్ సర్వే నిర్వహించి ప్రజలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సతీష్, హెూమి యోపతి అల్లోపతి ఎంపిహెచ్ఈఓ వెంకటరమణ, రెడ్డమ్మ, ఎం పి హెచ్ ఎస్. షణ్ముగం, మోహన్ రెడ్డి, ఎం పి హెచ్ ఎ చెన్నయ్య, ఏఎన్ఎం నర్మద, ఆశా కార్యకర్తలు రజిని,సుమలత, శాంతి, చిన్నక్క, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి పోరాటం




**రాప్తాడు- సూర్య వాస్తవం, ఆగస్టు 01:** రాప్తాడు నియోజకవర్గం అభివృద్ధి కోసం సిపిఐ పార్టీ నిరంతరం పని చేస్తుందని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ పేర్కొన్నారు.రాప్తాడు మండల కేంద్రం నందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామంలో జులై 31 న నిర్వహించిన మహాసభను విజయవంతం చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నాము అని అన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ మాట్లాడుతూ మహాసభలో గత మూడు సంవత్సరాల నుంచి చేసిన కార్యక్రమాలను గురించి వివరించామన్నారు.భవిష్యత్ కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేశాము అని తెలిపారు.పీఏబిఆర్ ద్వారా చెరువులకు నీటి కోసం ఉద్యమం చేయాలి. హంద్రీనీవా పీఏబీఆర్ ఆయకట్టు ఏర్పాటు చేసి పిల్ల కాలవలు ద్వారా పొలాలకు నీరు ఇవ్వాలి. నియోజకవర్గంలో టమోటా చీనీ మామిడి అరటి పంటలు అధికంగా పండిస్తున్న రైతులు ఉన్నందున ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు కొరకు కృషి చేయాలి. రాప్తాడు మండల కేంద్రంలో మార్కెట్ యార్డు నిర్మాణాలపై పోరాడాలి.ఇల్లు లేని నిరుపేదల కోసం ఇంటి స్థలాలు పట్టాలు పక్కా గృహాలు నిర్మాణానికై పోరాటం చేయాలి. రాప్తాడు నియోజకవర్గం 3 మండలాల్లో అన్ని గ్రామాల్లో కూడా శాఖలు ఏర్పాటు చేయాలి. రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం ఉద్యమించాలని తెలియజేశారు.అలాగే రాప్తాడు నియోజకవర్గం నూతన కమిటీ ఎన్నిక ఎన్నుకున్నాము. రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శిగా ఎం.రమేష్ సహాయకార్యదర్శిగా నీళ్లపాల రామకృష్ణ , కార్యవర్గం 19 మందిని కౌన్సిల్ 33 మందిని ఎన్నుకున్నాము. మూడు మండలాల నూతన కమిటీలు ఏర్పాటు చేశాము.రాప్తాడు మండల కార్యదర్శిగా ఆర్.రవీంద్ర సహాయ కార్యదర్శి ఎం.చలపతి అనంతపురం రూరల్ మండల కార్యదర్శిగా నరేష్ సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ ఆత్మకూరు మండల కార్యదర్శిగా శివను ఎన్నుకున్నామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

### వలస వచ్చిన కార్మికుల

# పూర్తి వివరాలు కాంట్రాక్టర్లు తెలియజేయాలి

**- రాయచోటి అర్బన్ సీఐ బి.వి. చలపతి**



**రాయచోటి-సూర్య వాస్తవం, ఆగస్టు 01:** అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ పరిధిలో కాంట్రాక్ట్ పనులు నిర్వహిస్తున్నయాజమాన్యంలో పనిచేస్తున్న కార్మికులలో పక్క రాష్ట్రాల నుండి వలస వచ్చినవారు, పక్క జిల్లాల నుండి వచ్చిన వారు ఉన్నారని సమాచారం మేరకు, యాజమాన్యం వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుని పూర్తి వ్యక్తిగత వివరాలు (పేరు, తండ్రి పేరు, పుట్టిన తేదీ, మొబైల్ నెంబర్, చిరునామా మొదలైనవి) మరియు వారి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను తప్పనిసరిగా రికార్డు రూపంలో మీ వద్ద భద్రపర్చు కోవాలని రాయచోటి అర్బన్ సీఐ బీవీ చలపతి యాజమాన్యులకువిజ్ఞప్తి చేస్తూ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రపంచంలో పేర్కొన్నారు. ఏదైనా కార్మికుడు నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొన్న సందర్భంలో యాజ మాన్యం వారి వివరాలను మాకు అందించ లేకపోతే యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసు కోబడుతాయని పేర్కొన్నారు. కాబట్టి దయచేసి పై వివరాలను సేకరించి, వారం లోగా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌కు స్వయంగా హాజరై లేదా ప్రతినిధి ద్వారా సమర్పించ వలసిందిగా అర్బన్ సిఐ ఆ ప్రకటనలో కోరారు.



# నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయం

**- వయోజన విద్యా పర్యవేక్షకులు**

**శ్రీసత్యసాయి బ్యూరో - సూర్య వాస్తవం ఆగస్టు 01:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యత నిర్మూలన ధ్యేయంగా పనిచేస్తామని విద్య సూపర్వైజర్లు సుధాకర్ రవీంద్రనాయుడు పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి బుక్కపట్నం కొత్తచెరువు మండల కేంద్రాల్లో సర్వే ఫారాలను పంపిణీ చేశారు. 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల లోపు నిరక్షరాశులను స్త్రీ, పురుషులను గుర్తించి ప్రతి పదిమందికి ఒక విద్యా వాలంటరీ టీచర్ ను నియమించి వారిలో అక్షరాభ్యాసాన్ని నింపేందుకు శ్రేయ శక్తుల కృషి చేస్తున్నామని వివరించారు. ఈనెల 7వ తేదీన అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లాంచనంగా ప్రారంభిస్తారని చెప్పారు. అక్షరాంధ్ర కార్యక్రమం ఏడో తారీఖు నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు కొనసాగుతుందన్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో రెండో దశ ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా 93 వేల ఎనిమిది వందల 86 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమం దశలవారీగా నిర్వహించబడుతుందని చెప్పారు 2029 వ సంవత్సరం నాటికి 100% అక్షరాస్యత సాధించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.

# డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ భాష**



**రాయచోటి - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్ లుపండుటాకులకు, వితంతు వులకు, వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష అన్నారు. శుక్రవారం అయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మార్కెట్ వీధిలో వృద్ధులకు, వితంతువులకు ,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 3000 నుండి ఒక్కసారిగా 4000 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీన వారికి అందిస్తున్నారని వికలాంగులకు 6000 దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 15వేల రూపాయలు ఇస్తున్నారని చెప్పారు.అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని చెప్పారు. ఈ కార్య క్రమంలో సచివాలయ సిబ్బందిప ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు సికిందర్ బేగ్. గయాస్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ కానిస్టేబుల్‌గా గద్దల సుదర్శన్ వరప్రసాద్ ఎంపిక



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** గుత్తి మండలం ఊబిచెర్ల గ్రామం చెందిన గద్దల నరసింహులు గద్ద ల రామాం జనమ్మ కుమారుడు గద్దల సుదర్శన్ వరప్రసాద్ శుక్ర వారం ఉదయం 11 గంటలకు పోలీస్ పరీక్షలు విడుదలయ్యాయి. ఊబిచర్ల గ్రామానికి చెందిన గద్దల సుదర్శన్ వరప్రసాద్ అనం తపురం జిల్లాలో 186 ర్యాంక్ సాధించాడు. సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక ఐన్నాడు వారి తల్లిదండ్రులు బంధువులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఆదర్శంగా నిలిచిన అన్నదమ్ములు

**- ఒకే కుటుంబంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు..**



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వస్తేనే తల్లిదండ్రులు సంబర పడిపోతారు. అలాంటి ముగ్గురికి వస్తే వారి సంతోషానికి అవధులు ఉండవు.... శుక్రవారం నాడు విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాల్లో అనంతపురం జిల్లా గుత్తికి చెందిన ముగ్గురు సోదరులు సత్తా చాటారు. ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ దౌలా ముగ్గురు కుమారులు మహమ్మద్ అలీ, మహమ్మద్ గౌస్, మహమ్మద్ సమీర్ ఈ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఒకే కుటుంబంలో, అదీ ముగ్గురు సోదరులకు పోలీస్ జాబ్స్ రావడంతో ఆ కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.

## మదర్స్ మిల్క్ బ్యాంకును సద్వినియోగం చేసుకోండి

### - పీపీ యూనిట్ వైద్యులు



**గుంతకల్– సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగు ప్రపంచ తల్లి పాల వారోత్సవాలు –2025లో భాగంగా ఏరియా ఆసుపత్రి, పీపీ యూనిట్ వైద్యులు డా.గంగాధర్, అరుణ, హరిత, లక్ష్మీ దేవి హెల్త్ సూపర్వైజర్, ఆశ కార్య కర్తలు, వేణు గోపాల్ ఆరోగ్య విద్యా బోధకులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీపీ యూనిట్ వైద్యులు మాట్లాడుతూ తల్లి పాలలో ఉన్న పోషక విలువలు అండ్ తల్లి పాల ప్రాముఖ్యతను బాలింతలు మరియు గర్భవతులకు పీపీ యూనిట్ గుంతకల్లు వైద్యులు వివరించారు. బిడ్డ పుట్టిన గంటలో తల్లి పసుపు పాలు (ముర్రు పాలు) అమృతం లాంటివని, మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం అని, తల్లి పాలు బిడ్డను వ్యాధుల నుండి కాపాడుతుందని తెలియజేశారు. జిల్లా సర్వజన ఆసుపత్రిలో ప్రతిష్టాత్మకంగా మదర్స్ మిల్క్ బ్యాంక్ ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలని, అవసరమైనచో ఉపయోగించుకోవాలని తెలిపారు. బ్రెస్ట్ ఫీడింగ్ ప్రమోషన్ చేస్తామని ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు.

## తల్లిపాలే బిడ్డకు మొదటి టీకా

### - డాక్టర్ గంగాధర్




**గుంతకల్– సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు - 2025 ఆగస్టు 1 నుండి 7 వరకు జరుగును. ఇందులో భాగంగా పీపీ యూనిట్ గుంతకల్లు వైద్యులు, డాక్టర్ అరుణ డాక్టర్ హరిత,హెల్త్ సూపర్వైసర్లు పద్మలత, భాగ్యనగర్ అర్బన్ హెల్త్ సెంటర్ సిబ్బంది, ఆశ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ తల్లి పాలలో ఉన్న పోషక విలువలు అండ్ తల్లి పాల ప్రాముఖ్యతను బాలింతలు మరియు గర్భవతులకు వివరించారు. బిడ్డ పుట్టిన గంటలో తల్లి యొక్క పసుపు పాలు (ముర్రు పాలు) అమృతం లాంటివని, మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే శిశువుకు సంపూర్ణ ఆహారం అని, తల్లి పాలు బిడ్డను వ్యాధుల నుండి కాపాడుతుంది అని తెలియజేశారు. తల్లి పాలు తల్లి , బిడ్డ మద్య బంధాన్ని పెంచుతుందని అన్నారు. ప్రపంచ తల్లి పాల వారోత్సవాల్లో భాగంగా భాగ్యనగర్ ప్రాంతంలో ర్యాలీ ప్రతిజ్ఞ చేశారు.

## పింఛన్ల పంపిణీలో ఎంపీడీవో తేజోష్ణ



**పామిడి –సూర్య వాస్తవం, ఆగస్టు 01:** పామిడి మండలంలో ఆగస్టు నెలలో ఎన్.టి.ఆర్. భరోసా పథకం క్రింద 107 వితంతు పెన్షన్లు కొత్తగా మంజూరు కాబడినవి. గుప్తా కాలనీ సచివాలయ పరిధిలో నూతనంగా మంజూరైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, పామిడి, ఎం.పి.డి.ఓ, తేజోష్ణ పామిడి పట్టణం పలు వార్డులలో పాల్గొని, ప్రభుత్వ ఆదేశాల మేరకు లబ్దిదారుల ఇంటి వద్ద పెన్షన్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగస్టు 9న బాస్ నిరసనకు అనుమతి లేదు

### - డీఎస్పీ మహేంద్ర

**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఈనెల 9న భారతీయ అంబేద్కర్ సేన నిర్వ హించ తలపెట్టిన ఛలో మదనపల్లె నిరసన ర్యాలీకి అనుమతి లేదని డిఎస్పి మహేంద్ర స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ లో సిఐలు కళా వెంకటరమణ, రామచంద్ర లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. బుద్ధినికొండలో బుద్ధుని తల తొలగింపు విషయంలో ఇద్దరు చిన్నారులు చేసిన ఆకతాయి పనేనని కేసును చేదించడం జరిగిందన్నారు. పిల్లల తల్లిదండ్రులతో కూడా ఎస్పీ సమావేశం ఏర్పాటు చేసి కేసు రిసాల్వ్ చేయడం జరిగింద న్నారు. అయినప్పటికీ భారతీయ అంబేద్కర్ సేన తన సొంత ప్రయోజనాల కోసం లా అండ్ ఆర్డర్ ను తప్పుదోవ పట్టిస్తూ చట్టాన్ని చేతిల్లోకి తీసుకొని నిరసన దీక్షలకు పిలుపు నివ్వడం తగదన్నారు. కావున చలో మదనపల్లె కార్యక్రమానికి ఎలాంటి అనుమతి లేదని, ఈ మేరకు 19 మందిని గుర్తించి వారికి నోటీసులు కూడా ఇవ్వడం జరుగు తుందన్నారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా నిరసన ర్యాలీలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బుద్ధినికొండ ఘటన దర్యాప్తుకు సిట్ ఏర్పాటు చేయాలి

- ఎస్పీ సొంత రాజ్యాంగం నడిపిస్తున్నారు..
- ప్రజాస్వామ్య వాదులను అణచి వేయాలంటే కుదరదు..
- న్యాయం జరిగే వరకూ ఉద్యమం ఆగదు : సిపిఐ



**మదనపల్లె - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** మదనపల్లె అంకిశెట్టిపల్లె వద్ద బుద్ధ విగ్రహం ధ్వంసం పై సిట్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయాలని సిపిఎం, బాస్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కన్వీనర్ పి.శ్రీనివాసులు, బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్, వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు, రాష్ట్రీయ గిరిజన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేటి దివాకర్ తదితరులు మాట్లాడుతూ.. నెల రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు బుద్ధ విగ్రహం తొలగించడంతో నిర్వాహకులు భారతీయ అంబేద్కర్ సేన అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్, ఆ సంఘ సభ్యులు నిరసన తెలియ జేయడం రాజ్యాంగబద్ధమే అన్నారు. అయితే జిల్లా ఎస్పీ ఈ ఘటన ను వ్యక్తిగతంగా తీసుకొని భారతీయ అంబేద్కర్ సేన నాయకులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం జరిగిందన్నారు. మనం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని ఎలాంటి సంఘటనలు జరిగిన దానికి సంబంధించి నిరసనలు తెలియజేయడం రాజ్యాంగ హక్కు అన్నారు. ఈ విషయంలో శాంతియుత నిరసనలు తెలియజేసిన బాస్ అధినేత పిటిఎం శివప్రసాద్ ను జిల్లా ఎస్పీ తీవ్ర ఇబ్బందులకు గురిచేయడం, అవమానకరంగా వాళ్ళ ఇంటికి వెళ్లి నోటీసులు అంటించడం, ఉద్యమాన్ని అణిచివేసేందుకు ఉక్కు పాదం మోపి పోలీసులను మోహరించడం తగదన్నారు. ఈ కక్షవేధింపులకు ఓ సిఐ ను సస్పెండ్ చేసే స్థాయికి వెళ్లాయంటే తీవ్రతను అర్థం చేసుకోవచ్చునన్నారు. ఇప్పటికైనా ఎస్పీ ప్రజాస్వామ్య బద్ధంగా వ్యవహరించి అన్ని రాజకీయపార్టీలను, ప్రజా సంఘాల నాయకులను ఏకం చేసి జరిగిన ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి నిజ నిర్ధారణ చేయా లన్నారు. ఎస్పీ సానుకూలంగా స్పందిచకపోతే ప్రభుత్వం కల్పించుకుని సిట్ ఏర్పాటు చేయాలన్నారు. లేనిపక్షంలో తామే అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుని పోయినిజ నిర్ధారణ కమిటీ వేసుకుని బుద్ధుని కొండకు వెళ్లి బుద్ధుని తల తొలగించిన ఘటనను ఛేదిస్తామన్నారు. గో బ్యాక్ ఎస్పీ కి పిలుపునిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు పీర్ భాషా, సిఐటియు నాయకుడు నాగరాజు, విఆర్ఎస్ఎస్ నాయకుడు సుదర్శన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సంక్షేమం - పేదల రక్షణే ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యం

-వడ్డీ వ్యాపారులు వేధిస్తే పీడీ యాక్ట్ తప్పదు
-పోలీసులు వడ్డీ వ్యాపారస్తులకు వత్తాసు పలికితే కఠిన చర్యలు
-పోలీసులకు మంత్రి సత్యకుమార్ యాదవ్ హెచ్చరిక



**శ్రీసత్యసాయి బ్యూరో– సూర్య వాస్తవం, ఆగస్టు 01:** పేదల సంక్షేమంతో పాటు వారికి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా రక్షణ కవచంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఇటీవల కాలంలో ధర్మవరం పట్టణంలో వడ్డీ వ్యాపారస్తుల ఆగడాలు పెరిగిపోయాయని వాటిని నివారించడానికి తాము చర్యలు తీసుకున్నామని ప్రజలకు భరోసా ఇచ్చారు. ధర్మవరం పట్టణంలోని 7వ వార్డులో సోమవారం నిర్వహించిన కార్యక్రమాలలో మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని, పలు సంక్షేమ, అభివృద్ధి చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమం, పట్టణ అభివృద్ధి, న్యాయ పరిరక్షణపై ఎంతటి ప్రాముఖ్యత ఇస్తున్నది ఈ కార్యక్రమాల ద్వారా స్పష్టమవుతోందన్నారు. ముందుగా, ఎన్టీఆర్ భరోసా పథకం కింద కొత్తగా మంజూరైన స్పౌజ్ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి స్వయంగా పాల్గొన్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 633 మందికి కొత్త స్పౌజ్ పెన్షన్లు మంజూరవ్వగా, అందులో ధర్మవరం పట్టణానికి చెందిన 217 మంది లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి, పెన్షన్లు అందజేశారు. ప్రతి లబ్ధిదారుతో ముఖా ముఖీ మాట్లాడి, వారి సమస్యలు, జీవన పరిస్థితులపై అవగాహన పొందారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పెన్షన్‌లు కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాక, ప్రభుత్వ శ్రద్ధకు, మానవీయ సంబంధానికి గుర్తు అని ఆయన పేర్కొన్నారు. సమాజంలోని వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు గౌరవం చూపించే విధంగా వారి చెంతకు మేము స్వయంగా వెళ్లి అందిస్తున్న పెన్షన్‌లు, మా పాలన ప్రజల జీవితాలకు ఎంత దగ్గరగా ఉందనేది నిరూపిస్తున్నాయి, అని అన్నారు. అదే రోజు, పట్టణంలోని 7వ వార్డులో రూ.60 లక్షల నిధులతో చేపట్టిన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, పైప్లైన్ల నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. శానిటేషన్ లోపాలు, కనెక్టివిటీ సమస్యలు వంటి సమస్యలు ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేదని, వాటిని అధిగమిం చేందుకు తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. వర్షా కాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, దీర్ఘకాలిక మౌలిక వసతులు కల్పించే దిశగా ఈ ప్రాజెక్ట్ ముఖ్యమైన అడుగు, అని చెప్పారు. పనుల్లో నాణ్యతపై రాజీపడకుండా, వరదలను తట్టుకునే విధంగా మౌలిక నిర్మాణాలు ఉండాలని కాంట్రాక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి, ధర్మవరం పట్టణంలో పెరిగిపోతున్న వడ్డీ మాఫియా వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. అధిక వడ్డీలు వసూలు చేసి పేద ప్రజలను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్న లొంగని వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఖచ్చితమైన ఆదేశాలు ఇచ్చారు. ఇకపై ఎవరి పైనా అక్రమ వడ్డీ వసూళ్ల పేరుతో బాధితులను వేధిస్తే, వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయిస్తాం.. పోలీసులు ఎవ్వరైనా వడ్డీ వ్యాపారులకు మద్దతుగా వ్యవహరించాలనుకుంటే, ఈ నియోజకవర్గం వారికోసం కాదు. ప్రజల న్యాయానికి, అధికార వ్యవస్థ సంబంధాలను తెంచుకుని నిలవాలని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డు ఛైర్పర్సన్ అంబటి అరుణ శ్రీ, ఈ.ఈ. సాయి కృష్ణ, డి.ఈ ప్రభుదాస్, డి. ఈ వీరేష్, టి.పి.ఆర్.ఓ విజయ్ భాస్కర్, సచివాలయ సిబ్బంది, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, పట్టణ అధ్యక్షులు జింక చంద్ర, రూరల్ అధ్యక్షులు చంద్ర, బిజెపి మైనారిటీ నాయకులు నబి రసూల్, జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి, గిర్రాజు నగేష్, పామిశెట్టి శివశంకర్, టిడిపి నాయకులు పల్లపు రవీంద్ర, శ్రీనివాసులు, జనసేన నాయకులు రాజారెడ్డి, శీనా పెద్ద లింగమయ్య, నారప్ప, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



## ఆగని మట్టి దోపిడీ

### - బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సిందనూరు నాగరాజు





**రాయదుర్గం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** డి.హిరేహాళ్ మండలం, మడేనహళ్లి గ్రామ సమీపంలోని ప్రభుత్వ భూమి నుండి వందల టిప్పర్లతో భారీ యంత్రాలతో పగలు రాత్రి తేడా లేకుండా కోట్లాది రూపాయల విలువైన గ్రావల్ మట్టిని, కొంత మంది రాజకీయ నాయకులతో కలిసి కర్ణాటకకు తరలిస్తున్న ప్రభుత్వ అధికారులు. కంచె చేను మేసినట్టుగా సాక్షాత్తూ ప్రభుత్వ అధికారులే అక్రమ వ్యాపారాలకు పూనుకుంటే ప్రభుత్వ భూములను కాపాడేది ఎవరు? రాజ్యాంగాన్ని అమలు పరిచేది ఇంకెవరు? జీతం సరిపోలేదా? గీతం తక్కువగా ఉందా? జీతం గీతం రెండూ కాకుండా ఇంకా మూడవ అదనపు ఆదాయం కావలసిందేనా? జిల్లాస్థాయి అధికారులకు ఈ విషయం తెలుసో తెలియదో లేక వారి ప్రోద్బలంతోనే ఇవన్నీ జరుగుతున్నాయా అనే విషయం ఆ భగవంతునికే ఎరుక. ప్రతినిత్యం నీతి గురించి నిజాయితీ గురించి పారదర్శకత గురించి పుంఖానుపుంఖాలుగా నీతి వాక్యాలు ప్రబోధించే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణం గురించి పాఠాలు నేర్పించే ఉపముఖ్యమంత్రి సుపరిపాలనలో మొదటి అడుగు అంటూ త్వరలో ముఖ్యమంత్రి కావాలని కలలు కంటున్న నారా లోకేష్ క్రింది స్థాయిలో ఏమి జరుగుతుందో తెలియదా లేక అన్నీ తెలిసీ లేదా మీ అనుమతులతోనే ఇవన్నీ జరుగుతున్నాయా లేదా వచ్చిన సంపాదనను మీ వరకూ ఏమైనా పంపిస్తున్నారా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ప్రజాస్వామ్యానికి నాలుగవ స్తంభమైన ఫోర్త్ స్టేట్ మీడియా సోదరులు ఒకసారి అనంతపురం జిల్లా, డి.హిరేహాళ్ మండలం, మడేనహళ్లి గ్రామ చుట్టుపక్కల ఏమి జరుగుతుందో ఒక్కసారి అటువైపు తలెత్తి అయినా చూడాలని మనవి చేసుకుంటున్నాము.

## ఆస్పత్రుల్లో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** ఆస్పత్రుల్లో వైద్యులు రోగులకు అందు బాటులో ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.. శుక్రవారం పత్తికొండ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ.శ్యామ్ బాబు సందర్శించి, ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ కింద సర్జరీలు జరుగుతున్నాయా? అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.. ఫార్మసీ లో ఉన్న మెడిసిన్స్ ను పరిశీలిస్తూ మెడి సిన్స్ ఇచ్చే సమయంలో గడువు తేదీ చెక్ చేసుకొని ఇవ్వాలన్నారు. ఈ మధ్య స్పెషల్‌గా చికెన్ గునియా, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు కేసులు ఏమైనా వచ్చాయా అని కలెక్టర్ వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు... ప్రతి రోజు ల్యాబ్ లో ఎన్ని పరీక్షలు జరుగుతుంటాయని కలెక్టర్ ల్యాబ్ సిబ్బందిని ఆరా తీశారు...అక్కడే ఉన్న స్కూల్ విద్యార్థి మౌనిక తండ్రితో కలెక్టర్ మాట్లాడుతూ పాప కి ఏమైంది అని అడిగి తెలుసుకొని, సరైన ట్రీట్మెంట్ తీసుకుని వెళ్లాలని కలెక్టర్ సూచించారు. జనరల్ వార్డును పరిశీలిస్తూ అక్కడే ఉన్న వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఏ ఏ కేసుల ద్వారా పేషెంట్‌లు అడ్మిట్ అయ్యారు?? అని అడిగి తెలుసుకొని అక్కడే ఉన్న పేషెంట్ లతో కలెక్టర్ మాట్లాడి ట్రీట్మెంట్ ఏ విధంగా ఇస్తున్నారు?? ఏమైనా సమస్యలు ఉన్నాయా?? అని అడిగి తెలుసుకున్నారు.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించా లని వైద్యులను ఆదేశించారు. కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, తహసిల్దార్ హుస్సేన్ సాహెబ్, ఎంపిడిఓ కవిత, వైద్య సిబ్బంది, డాక్టర్ కల్పన తదితరులు పాల్గొన్నారు..



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in



# రాజకీయ ప్రయోజనాల కోసమే మాజీ మంత్రి డ్రామా

## - బనకచర్లపై బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే పోలవరం - బనకచర్లపై బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పై చవకబారు విమర్శలు చేస్తున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు పునాదిరాళ్ళు వేసింది, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి బాట పట్టించింది చంద్రబాబేనన్న విష యాన్ని ఆయన విస్మరిస్తున్నారని ఎద్దేవా చేశారు. అనంతపురం జిల్లా రాయదుర్గంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాలవ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుకు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ వేర్వేరన్న భేదభావం లేనేలేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే తెలంగాణలో అసలు సిసలు అభివృద్ధి ప్రారంభమైందని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పనిచేసిన చంద్రబాబుకే తెలంగాణ అభివృద్ధి ఘనత దక్కుతుందన్నారు. రెండు రాష్ట్రాల శ్రేయస్సు గురించే ఆయన ఆలోచిస్తారని తెలియజేశారు. సముద్రంలోకి వృధాగా వెళుతున్న నీటిని బనకచర్లకు తరలిస్తే అభ్యంతరం ఎందుకని ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడడంలో తప్పేమిటని ప్రశ్నించారు. దానిపై హరీష్ రావు లేనిపోని ఆరోపణలు చేయడాన్ని కాలవ తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి



చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించడాన్నీ తప్పుపట్టారు. కుట్రలు చేయాల్సిన అవసరం, ఆలోచన చంద్రబాబుకు ఏమాత్రం లేదని సూచించారు. హరీష్ రావు తోపాటు బీఆర్ఎస్ నేతలు కూడా ఇలాంటి దిగజారుడు మాటలే మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు రేవంత్ రెడ్డి కంటే ముందే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ శిష్యుడు కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు అండదండలతోనే కెసిఆర్ తెలంగాణలో రాజకీయంగా ఎదిగారన్న విషయం నీకు గుర్తు లేదా అని హరీష్ రావును నిలదీశారు. వాస్తవాలను కప్పిపుచ్చి ఏది చెప్పినా ప్రజలు నమ్ముతారనుకోవడం హరీష్ అజ్ఞానమే అవుతుందన్నారు. ప్రతి ఏటా 3వేల టీఎంసీల గోదావరి జలాలు వృధాగా సముద్రంలో కలుస్తున్నాయని వివరించారు. ఇలాంటి వృథా నీటిని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో వెనుకబడ్డ ప్రాంతాలకు మళ్లించి అభివృద్ధి చేయడం తప్పేలా అవుతుందని నిలదీశారు. నీటి పంపకాల్లో సిడబ్ల్యుసిలో ఎక్కడ మిగులు జలాలన్న పదమే లేదని కొందరు కుహనా నిపుణులు చెబుతున్నారని, మిగులు జలాల ద్వారా వెనుకబడ్డ ప్రాంతాల్లో అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేయడంలేదా అని ప్రశ్నించారు. తెలంగాణలో నెట్టెంపాడు, కల్వకుర్తి, ఎలిమినేటి మాధవరెడ్డి పథకాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో హంద్రీనీవా, గాలేరు నగరి తదితర పథ కాలు మిగులు జలాలపై ఆధారపడి చేపట్టనవేనని గుర్తు చేశారు. దుర్భిక్ష ప్రాంతమైన రాయలసీమను సస్య శ్యామలం చేయటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రయత్ని స్తుంటే మీకెందుకు కడుపుమంట అని నిలదీశారు. ఇలాంటి వ్యాఖ్యలను తెలంగాణ సమాజం ఎప్పటికీ హర్షించదన్నారు. కూటమి పాలనపై బురద చల్లే చౌకబారు మాటలను మానుకోవాలని హితవు పలికారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తెలంగాణ గడ్డకు ఆ పార్టీ వల్ల ఎలాంటి విఘాతం కలగదని చంద్రబాబు పదేపదే చెబుతున్న... హరీష్ రావు లాంటి నేతలు దిగజారుడు వ్యాఖ్యలు చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కేవలం స్వార్థ రాజకీయ లబ్ధి కోసం బిఆర్ఎస్ ఆడుతున్న నాటకాలను తెలంగాణ సమాజం తిప్పి కొట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ యు. హనుమంత రెడ్డి, వైస్ ఛైర్మన్ దానవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఉపాధ్యాయులపై గాఢ ప్రేమెందుకు

# పంచాయితీ రాజ్ ఉపాధ్యాయులపై పగ ఎందుకు?

## - పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు సూర్యుడు నాయక్



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** ఇటీవల ప్రభుత్వము పాఠశాల విద్యలో భాగంగా మండల విద్యాశాఖ అధికారులుగా కేవలం ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పాఠశాల సహాయకులను మాత్రమే ఎఫ్ఏసిగా నియమించడంపై రాష్ట్ర శాఖ పిలుపుమేరకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవలంపల్లి నందు మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనను వ్యక్తం చేస్తూ గవర్న మెంట్ ఉపాధ్యాయులపై ప్రభుత్వానికి అంత గాఢ ప్రేమ ఎందుకని అలాగే పంచాయతీ రాజ్‌లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులపై అంత పగ ఎందుకని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు మూడే సూర్యుడు నాయక్ ఆవేదనను వెలబుచ్చారు. ఇలా ఏకపక్షంగా కాకుండా ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి అందరికీ సమన్యాయం చేయాలని ఇలా ఎఫ్ ఏ సీ లుగా కాకుండా పూర్తిగా ప్రమోషన్ల ద్వారానే నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘాలు పిఆర్సీ అడిగితే పి-4 అమలు చేసే ఉత్తర్వులు ఇచ్చి పక్కదోవ పట్టించే ఉత్తర్వు మాదిరి నేడు మండల విద్యాశాఖ అధికారులుగా కేవలం గవర్నమెంట్ పాఠశాల సహాయకులను మాత్రమే నియమించి ఒక గెజిట్ ప్రధానో పాధ్యాయులపై మరియు సీనియర్ మండల విద్యాధికారిపై వీరి ఆధిపత్యం ఏమిటని దుయ్యబట్టారు. ఇది ఇలాగే కొనసాగితే సమ్మె తప్పదని తెలియజేశారు దీనితో పాటుగా ప్రభుత్వం వెంటనే పిఆర్సి కమిటీ నియమించి 40 శాతం ఐఆర్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కాలాను గుణంగా వచ్చే డిఏలు మంజూరు చేయాలని సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ నకు అవకాశం ఇవ్వాలని పాత బకాయిలు మొత్తం చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చ రించారు. ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయుడు సైకం గంగిరెడ్డి, కృష్ణంరాజు, ఆలూరు నాగరాజా, మల్లూరు నాగరాజు, నాగరత్నమ్మ, రాణి, రామ్మో హన్, మదన్ మోహన్ రెడ్డి, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా దేవ్ రెడ్డి పల్లి రాజేష్

**రాయదుర్గం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** విశ్వ హిందూ పరిషత్ రాయదుర్గం శాఖ అధ్యక్షుడిగా దేవిరెడ్డిపల్లి రాజేష్ బాధ్యతలు చేపట్టారు. నాటి నుండి ఇప్పటి వరకు హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రజల్లో హిందూ ధర్మంపై చైతన్యం నింపడం కోసం అలు పెరగకుండా పనిచేస్తూ, గో సంరక్షణ, దేవాలయాలు, వాటి సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షిస్తూ, ఆక్రమణకు గురైన, నిరాదరణకు గురైన ఆలయాల విషయంలోపోరాడుతూ, పట్టణం నడిబొడ్డున బజరంగి హనుమాన్‌ను స్థాపించి.... ఇలా నాలుగు సంవత్సరాలుగా శక్తివంచన లేకుండా నిరంతరం పనిచేస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా విశ్వ హిందూ పరిషత్ ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది. అంతేకాకుండా రాయదుర్గం ప్రాంత ప్రజలు విశ్వ హిందూ పరిషత్ దృష్టికి తీసుకువచ్చిన అనేక విషయాలపై స్పందించి వారితో కలిసి పోరాడి రాయదుర్గం ప్రాంత ప్రజల మన్ననలు పొందానని నమ్ముతున్నాను. రాయదుర్గం ప్రాంత ప్రజల సహాయ సహకారాలతో విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకోవెళ్ళడం జరిగిందని తెలియజేస్తున్నాను. గత కొన్ని సంవత్సరాలుగా నా పని తీరును నిశితంగా పరిశీలించిన విశ్వ హిందూ పరిషత్ రాష్ట్రస్థాయి పెద్దలు నన్ను అభినందిస్తూ ఇటీవల నెల్లూరులో జరిగిన విశ్వ హిందూ పరిషత్ రాష్ట్రస్థాయి సమావేశంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడిగా నాకు బాధ్యతలు అప్పగించిందని తెలియజేయుటకు సంతోషిస్తున్నాను. జిల్లా ఉపాధ్యక్షుడిగా విశ్వ హిందూ పరిషత్ ఆశయాల కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, ప్రజల్లో హిందూ ధర్మంపై చైతన్యం నింపడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలియజేస్తున్నాను. గత నాలుగు సంవత్సరాలుగా నన్ను ఎంతో అభిమానించి, ఆదరించిన రాయదుర్గం ప్రాంత ప్రజలకు ఎప్పటికీ కృతజ్ఞతగా ఉంటానని తెలియచేస్తున్నాను. అలాగే నాతోపాటు చేదోడు వాదోడుగా ఉంటూ అన్ని కార్యక్రమాలలో నాకు సహకరించిన నాతోటి కమిటీ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈనెల 5వ తేదీన రాయదుర్గంలో జరిగే విశ్వ హిందూ పరిషత్ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో నియమించబోయే రాయదుర్గం నూతన అధ్యక్ష కార్యదర్శులకు కమిటీ సభ్యులకు మీ సహాయ సహకారాలు ఎప్పటిలా కొనసాగించాలని కోరారు.



## వరిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ

**పెళ్లకూరు- సూర్య వాస్తవం, ఆగస్టు 01:** దొరవారిసత్రం మండలంలోని తల్లంపాడు సచివాలయ పరిధిలో శుక్రవారం రోజు వరిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణా తరగతులు నిర్వహించబడ్డాయి. పీఎం-ఆర్‌కెవై పథకం కింద తిరుపతి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్‌లో వరిలో సమగ్ర సస్యరక్షణ పాటించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చన్నారు. రసాయనాల పిచికారీ ద్వారా పురుగులు, తెగుళ్ల నియంత్రణను చివరి మార్గంగా మాత్రమే అనుసరించాలి అని సూచించారు.

మండల వ్యవసాయ అధికారి జ్యోతిర్మయ మాట్లాడుతూ, వరి నాటే సమయంలో మొక్కల కొనలను తొలగించాలి, ప్రతి రెండు మీటర్లకు 20 సెం.మీ వెడల్పుతో తూర్పు-పడమర దిశగా కాలిబాటలు ఏర్పాటు చేయాలి అన్నారు. గట్లపై కలుపు ఉండకూడదని, పసుపు పచ్చ చిగురు అట్టలు, లింగ ఆకర్షక పుట్టలు, పక్షిస్తావరాలు వాడాలని సూచించారు. అలాగే పొలాల్లో మురుగు నీరు నిలవకుండా చూడాలి. గట్లపై బంతి, కంది, మొక్కజొన్న, కూరగాయలు వంటి కంచ పంటలు వేసుకోవాలని సూచించారు. ఇతర పంటల అవశేషాలను తొలగించాలన్నారు. ఈ విధంగా సస్యరక్షణ పద్ధతులు పాటిస్తే, పురుగుమందుల అవసరాన్ని తక్కువ చేసి ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి మాట్లాడుతూ, రేపు అన్నదాత సుఖీభవ మరియు పీఎం కిసాన్ పథకాల కింద పట్టాదారు రైతుల అకౌంట్లకు రూ.7000 చొప్పున ప్రభుత్వం జమ చేయనుందని తెలిపారు. ఈ సమాచారాన్ని రైతులందరూ తమ సచివాలయ పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.






## ఎంఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన యుటిఎఫ్ నాయకులు

**పెళ్లకూరు- సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** నూతన మండల విద్యాశాఖ అధికారి కే.కొండయ్యను శుక్రవారం మండల విద్యాశాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన యూటీఎఫ్ దొరవారిసత్రం మండలశాఖ నాయకులు, ఈ సందర్భంగా ఎంఈఓ ను శాలువలతో ఘనంగా సన్మానించి బాధ్యతలు స్వీకరించినందుకు వారికి శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు, ఎం.రాధా కృష్ణయ్య యుటిఎఫ్ మండల అధ్యక్షులు కే.దిలీప్ కుమార్, కోశాధికారి ఇ.విజయ్, జిల్లా కౌన్సిలర్లు పి, చిరంజీవులు, ఎస్.కె, వహీదా, మండల కార్యదర్శులు కే,శ్రీనివాసులు, ఎస్.కె,అబ్జల్, అరుణ కుమారి, రమణమ్మ వెంకటేష్, బాలస్వామి, రాజేంద్ర, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు ఉద్యోగం సాధించిన పేదింటి కుసుమం



**ఆదోని టౌన్ - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాలలో ఆదోని మండలం దణాపురం గ్రామానికి చెందిన పేదింటి కుసుమ సి,ఆర్ జయలక్ష్మి పరీక్ షఫలితాలలో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికై విజయం సాధించి గ్రామానికి గౌరవం తీసుకొచ్చింది.శుక్రవారం మంగళగిరిలోని పోలీస్ హెడ క్వార్టర్స్‌లో రాష్ట్ర హెూంమంత్రి తానేటి వనిత, డీజీపీ హరీష్ గుప్తా విడుదల చేసిన ఫలితాలలో జయలక్ష్మి 130 మార్కులు సాధించి సివిల్ కానిస్టేబుల్ కు ఎంపికైంది గ్రామంలో వారి తల్లిదండ్రులు సాధారణ కూలీ కుటుంబానికి చచెందినవారు.తండ్రి సి.ఆర్. షణ్ముఖ,తల్లి సి.ఆర్. మంగమ్మ. కుటుంబంలో ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లలో జయలక్ష్మి చిన్నదైనప్పటికీ పట్టుదలతో కష్టపడి చదివి ఈ ఘనత సాధించింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన జయలక్ష్మి,రాష్ట్ర ప్రభుత్వ నోటిఫికేషన్‌కు అనుగుణంగా నిర్వహించిన నియామక పరీక్షల్లో మెరిసింది.ఎంపికపై కుటుంబ సభ్యులు, బంధువులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ముఖ్యంగా ధనాపురం గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ఎస్ఎంసి ఛైర్మన్ సి ఆర్ రాఘవేంద్ర ఆనందం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులు స్వీట్లు తినిపిస్తూ హర్షం వ్యక్తం చేశారు. విజయం సాధించిన జయలక్ష్మి గ్రామంలోని పలువురు యువతకు ఆమె ఆదర్శంగా నిలిచింది.

## పాడి రైతులకు బ్లాంకెట్ సర్వే పై అవగాహన



**హిందూపురం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** హిందూపురం మండల బేవినాహళ్లి గ్రామ పంచాయతీలో. శుక్రవారం నాడు ఆంధ్ర ప్రదేశ్ పశు సంవర్తక శాఖ ఆధ్వర్యంలో పాడి మరియు సన్నజీవాల పెంపక రైతులకు బ్లాంకెట్ సర్వే పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రైతు సేవ కేంద్రం పశు వైద్య సహాయకులు డాక్టర్ షేక్ అబ్దుల్ రహీం మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పాడి మరియు గొర్రెలు మేకల పెంపకం రైతుల నుండి సమగ్ర సమాచారం సేకరించి వారి ఆర్థిక అవసరం కొరకు బ్యాంకు నుండి ఋణ సౌకర్యం పశు భీమా భద్రతలో నష్ట పరిహారం కొరకు ఎదుర్కొంటున్న సమస్య,పాడి రంగంలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన, పశు వైద్యం మొదలగు అంశాలపై, మీ ఇంటి వద్దకు వచ్చి వివరాలను సేకరించే కార్యక్రమ సర్వే 25-7-25 నుండి 15-9-25 వరకు జరుగుతున్నదని, రైతులు వివరణ సేకరణ దారు లకు సహకరించి, తద్వారా పశు గణ రంగ పథకాల రూపకల్పనకు తోడ్పాటు అందించి, రైతే దేశానికి వెన్నముక లాంటివాడని ప్రపంచానికి మరొక్కసారి చాటిచెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అశ్విని నాగరాజు, వార్డు సభ్యులు ముత్తన్న, నాగరాజు, నాయకులు చంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ సోమయ్య గ్రామ ప్రజలు పాల్గొని సమావేశాన్ని జయప్రదం గావించారు.

## 78 మందికి వితంతు పింఛన్లు మంజూరు



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** మండలంలో కొత్తగా వితంతు (భర్త కోల్పోయిన వారికి) పెన్షన్లు 75 మందికి మంజూరయ్యాయని ఎంపీడీవో ఉషారాణి తెలిపారు. శుక్రవారం మండలంలోని 16 గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల్లోని సర్పంచులు సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేశారు ఉదయం 6 గంటల నుంచి అన్ని గ్రామాలలో వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు పంపిణీ చేశారు. కాకులారం పంచా యతీలోని మల్ రెడ్డి పెన్షన్లు పంపిణీ చేశారు. కోనంపేటలో సర్పంచ్ లక్ష్మీనారాయణ, టిడిపి నాయకుడు వెంకటరమణ, పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సజావుగా పింఛన్లు పంపిణీ చేయాలి

**- ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**
**- నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్**



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద సజావుగా పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. లబ్ధిదారుల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా ఉంటే తెలపాలని, ప్రభుత్వం నుంచి ఏదైనా సహాయం అవసరమైతే చేస్తామని లబ్ధిదారులకు తెలిపారు. ముందుగా కే.ఉమాదేవి అనే లబ్ధిదారురాలికి 4 వేల రూపాయల వీడో పెన్షన్ ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ అందించారు. అనంతరం గురు శాంతప్ప అనే లబ్ధిదారుడికి 4 వేల రూపాయల వృద్ధాప్య పెన్షన్ ను అందజేశారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను అందజేయడం పట్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద అత్యంత ప్రతిష్టాత్మకంగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయాలని అధికారులను, సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ పావని, తహసిల్దార్ హరికుమార్, స్థానిక నాయకులు బుగ్గయ్యచౌదరి, తదితరులు పాల్గొన్నారు.



# శభాష్ అనంతపురం పోలీస్

**- ఐదుగురు సైబర్ నేరగాళ్లు అరెస్టు**
**- ఢిల్లీ కేంద్రంగా మోసాలు**
**- సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అకౌంట్‌నుంచి రూ.1.74కోట్లు స్వాహా**
**- రూ. 41.20 లక్షల నగదు, 8 సెల్ ఫోన్లు, ఒక కారు, 20 ఏటీఎం కార్డులు, 15 సిమ్ కార్డులు, 5 బ్యాంక్ పాస్ బుక్కులు, 10 చెక్కు పుస్తకాలు, 2 రూటర్లను స్వాధీనం**











**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** దేశ సరిహద్దులు దాటి సైబర్ నేరగాళ్లను అనంతపురం జిల్లా పోలీసులు పట్టుకున్నారు. కాంబోడియా దేశం నుంచి ఫేక్ యాప్‌లని ఆపరేట్ చేస్తున్న నేరగాళ్లను పోలీసులు గుర్తించారు. ఈ మేరకు అనంతపురం ఎస్పీ జగదీష్ శుక్రవారం నాడు మీడియాకు వివరాలు వెల్లడించారు. రాయదుర్గంకి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అకౌంట్ నుంచి రూ. 1.74కోట్లు సైబర్ నేరగాళ్లు కాజేశారని ఫిర్యాదు రావడంతో విచారణ చేపట్టామని తెలిపారు. అనంతపురం ఎస్పీ జగదీష్ ఢిల్లీ కేంద్రంగా ఫేక్ అకౌంట్ల ద్వారా పలు అకౌంట్లలోకి సైబర్ క్రిమినల్స్ డబ్బు మార్పిడి చేశారని అనంతపురం ఎస్పీ జగదీష్ అన్నారు. ఈ కేస్‌ను సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టామని చెప్పుకొచ్చారు. దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుమంది సైబర్ నేరగాళ్లని అరెస్ట్ చేశామని తెలిపారు. నిందితుల దగ్గరి నుంచి 8 సెల్‌ఫోన్‌లు, కారు, 20 ఏటీఎం కార్డ్స్, 15 సిమ్‌కార్డ్స్, 5 బ్యాంక్ పాస్ బుక్కులు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా క్రియేట్ చేసిన 13 ఫేక్ అకౌంట్లలోకి డబ్బులు వెళ్లినట్లు గుర్తించామని చెప్పుకొచ్చారు. క్రిప్టో కరెన్సీ ద్వారా పైసలను దేశం దాటించేందుకు సైబర్ క్రిమినల్స్ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంబోడియా దేశం నుంచి నేరగాళ్లు మొత్తం నెట్‌వర్క్‌ని ఆపరేట్ చేస్తున్నారని ఎస్పీ జగదీష్ పేర్కొన్నారు.

# పండుటాకులకు పింఛన్ ఓ భరోసా

**- టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజులు ఖాదర్ భాష**



**అన్నమయ్య బ్యూరో- సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పండుటాకులకు, వితంతువులకు, వికలాంగులకు కొండంత భరోసానిస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కుప్పం నియోజకవర్గ పరిశీలకులు గాజుల ఖాదర్ భాష పేర్కొన్నారు. శుక్రవారం నాడు అయన గౌరవ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలోని మార్కెట్ వీధిలో వృద్ధులకు, వితంతువులకు,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను 3000 నుండి ఒక్కసారిగా 4000 వేలకు పెంచి ఇవ్వడమే కాకుండా ప్రతినెలా ఒకటవ తేదీన వారికి అందిస్తున్నారని వికలాంగులకు 6000 దీర్ఘకాల వ్యాధిగ్రస్తులకు 15 వేల రూపాయలు ఇస్తున్నారని చెప్పారు. అలాగే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. అలాగే గత వైసీపీ ప్రభుత్వంలో ఆగిపోయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించడమే కాకుండా రాజధాని అమరావతిని అంచలంచెలుగా అభివృద్ధి చేసేందుకు అన్ని రకాల చర్యలు వేగంగా జరుగుతున్నాయన్నారు. దీనికి తోడు నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా పలు రంగాలలో శిక్షణ ఇవ్వడమే కాకుండా జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు అండగా నిలుస్తోందన్నారు. అలాగే మైనార్టీలకు కొండంత అండగా నిలుస్తూ మసీదుల్లో పనిచేసే ఇమామ్ లు,మౌజన్ లకు జీతాలు ఇవ్వడమే కాకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇలా చెప్పుకుంటూ పోతే గత వైసిపి ప్రభుత్వంలో ధ్వంసమైన అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్నారని చెప్పారు. అత్యధిక మెజార్టీతో అధికారంలోకి వచ్చిన కుటుంబం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్తుంటే అది చూసి ఓర్వలేని వైసిపి నేతలు ప్రజల్లో ఉనికి కోసం ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా కూటమి ప్రభుత్వం పోలవరాన్ని పూర్తి చేయడం,రాజధాని అమరావతిని నిర్మించడం,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ 2029 లో తిరిగి అధికారంలోకి రావడం తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ఆంజనేయులు తెలుగుదేశం పార్టీ నాయకులు సికిందర్ బేగ్. గయాస్ మహబూబా అలీ ఖాన్ యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా వ్యాప్తంగా 218285 ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ**
**- ఈ నెల నుండి నూతనంగా మంజూరైన 3987 వితంతు పింఛన్లు**
**- రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**





**రాయచోటి - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శుక్రవారం ఉదయం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సంక్షేమానికి ఆద్యుడు నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా నేడు 2,18,285 పింఛన్లను అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈ నెల నుండి 3987 నూతన వితంతు పింఛన్లు మంజూరు చేశామని గత నెల వరకు 2,14,298 పింఛన్లు అందజేయబడేవని ఈ నెల నుండి వీటికి అదనంగా వితంతు పింఛన్లు కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన చెప్పారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,18,285 పింఛన్లను ఆగస్టు ఒకటో తారీఖున లబ్ధిదారుల ఇంటి వద్దనేఅందజేయబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ



**గుత్తి - సూర్య వాస్తవం, ఆగస్టు 01:** గుత్తి మండలం మాముదూరు గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా అ వ్వ తాతలకు పెన్షన్, స్పౌస్ పెన్ష న్లు వితంతు పింఛన్లు కొత్తగా మంజూరు కావడం జరిగింది. గుంతకల్ నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి,పామిడి ఇన్చా ర్జి యువనేత గుమ్మ నూరు ఈశ్వర్ సూచనల మేరకు ఈరోజు ఎన్టీ ఆర్ భరోసా అవ్వా తాతల పింఛ న్లు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఆదినారాయణ,ఫీల్డ్ అసి స్టెంట్ నాగరాజు,రామ్ లక్ష్మణ్,ర ఘునాథ్ రెడ్డి,అశోక్ కుమార్, బేల దారి రామాంజినేయులు ఓంకార్ స్వామి భాస్కరరెడ్డి కుమ్మర రామాంజనేయులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలి

**- ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ**





**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, ఆగస్టు 01 :** రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ సక్రమంగా చేపట్టాలని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం నగరంలోని నవోదయ కాలనీలో ఉన్న ప్రభుత్వ చౌకధాన్యపు దుకాణంలో నిత్యవసర సరకుల పంపిణీని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరకుల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలని, కార్డుదారులకు నాణ్యమైన బియ్యం అందించాలన్నారు. రేషన్ షాపుల ముందు పట్టికలో ధరల వివరాలను రాయాలని, స్టాక్ ను ప్రదర్శించాలని ఆదేశించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని కార్డుదారులకు సూచించారు. బియ్యం సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అంటూ ఆరా తీశారు. మీ కుటుంబంలో ఎంతమంది ఉన్నారు ఎన్ని కేజీల బియ్యం వస్తుంది, తదితర వివరాలను కార్డుదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్డుదారులు మాట్లాడుతూ తమకు రేషన్ షాపుల ద్వారా పప్పును అందజేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి వచ్చిన తర్వాత పంపిణీ చేస్తామని ఇంచార్జి జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరికుమార్, విఆర్ఓ రామాంజనేయులు, డీలర్, కార్డుదారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )